www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:16, ఆదివారం, 05.11. 2023



..మిగతా 3 లో

## హైదరాబాద్‌లో దూసుకెళ్తున్న రియల్ భూమ్

## అంధకారంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి
- కేసీఆర్‌ఇంజినీర్‌అవతారంతోనే దుస్థితి అని ఎద్దేవా
- లక్షకోట్లు ప్రజాధనం వృథా చేశాని ఆగ్రహం

**విశాల భారతి, హైదరాబాద్:**

లక్ష కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ అంధకారంగా మారిందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం కుంగిన మేడిగడ్డ డ్యామ్‌ను బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ , ఎంపీ లక్షణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యత, నిర్మాణ లోపంతో మేడిగడ్డ బ్యారేజ్‌కు పగుళ్లు ఏర్పడి దెబ్బతిందని తెలిపారు. ఈ ఘటన తెలియడంతోనే కేంద్ర జలశక్తి నిపుణులకు లేఖ రాయడం జరిగిందని.. జాతీయ డ్యాం సేఫ్టీ అధికారులు వచ్చి చాలా తీవ్రమైన అంశాలు అందులో పొందుపరిచారని ఆయన చెప్పారు. అన్నారం బ్యారేజీ కింద పియర్స్ నుంచి వాటర్ నాణ్యత లోపం

..మిగతా 2 లో



## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన గులాబి పార్టీ కీలక నేతలు
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక
- 'ఎర్రబెల్లి' ఓటమి ఖాయమన్న
- ప్రధాన అనుచరుడు హరి ప్రసాద్

**విశాల భారతి, హైదరాబాద్:**

పాలకుర్తి కాంగ్రెస్ లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది అధికార బీఆర్ఎస్ పార్టీ లీడర్ల చేరికలు 'హస్తం' పార్టీలోకి రోజు రోజుకు పెరుగుతున్నాయి. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పిలుపు మేరకు శనివారం పాలకుర్తి నియోజకవర్గ నేతలు బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి గాంధీ భవన్ కు క్యూ కట్టారు. పీసీసీ ప్రెసిడెంట్‌రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన

..మిగతా 2 లో





## కేసీఆర్ సీఎం కాకపోతే తెలంగాణ ఆగమే

### కేసీఆర్ ను ఢీకొట్టేందుకు అంతా ఒక్కటవుతున్నారు

- ప్రజలనే నమ్ముకున్నాం ..కేసీఆర్ అభివృద్ధిని నమ్ముకున్నాం
- వ్యవసాయాన్ని పండగ చేశాం
- న్యాయవాదుల సమ్మేళనంలో ఐటీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి. తెలంగాణ బ్యూరో:**

కేసీఆర్ మళ్లీ సీఎం కాకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ జల విహార్ లో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'ఓ ఒక్క పలుచని కేసీఆర్ ను ఢీకొట్టేందుకు చాలా మంది ఒక్కటవుతున్నారు. కేసీఆర్ ను ఓడించడమే తన జీవిత లక్ష్యమని షర్మిల ప్రకటించారు. ఒకటి మాత్రం పక్కాగా చెప్తా. 2014లో ఎవరినీ నమ్ముకోలేదు. ప్రజలనే నమ్ముకున్నాం. 2018లోనూ ప్రజలనే నమ్ముకున్నాం. 2023లోనూ ప్రజలనే నమ్ముకుంటాం. కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని నమ్ముతాం. మిమ్మల్ని నమ్ముతాం.' అని పేర్కొన్నారు.

**న్యాయవాదులపై ప్రశంసలు**

న్యాయవాదులతో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మంత్రి కేటీఆర్ వారితో ముచ్చటించారు. అడ్వొకేట్ ట్రస్ట్ రూ.500 కోట్లకు పెంచుతామని, న్యాయవాదులకు వైద్య బీమా కూడా పెంచుతామని ప్రకటించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో న్యాయవాదుల సేవలను కొనియాడారు. విద్యార్థులతో సమానంగా న్యాయవాదులు పోరాడారని ప్రశంసించారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే తమకు విజయం దక్కేలా చేస్తుందని

..మిగతా 2 లో

## బీఆర్ఎస్ లో చేరిన ఏనుగుల రాకేశ్ రెడ్డి

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌సమక్షంలో చేరిక
- బీఆర్ఎస్‌విజయానికి కృషి చేస్తానని వెల్లడి

**విశాల భారతి, హైదరాబాద్:**

బీఆర్ఎస్‌పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ , బీజేపీలోని పలువురు సీనియర్ నేతలు ఇప్పటికే గులాబీ గూటికి చేరారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు రాకేశ్‌రెడ్డి కమలం పార్టీని వదిలి కారెక్కారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన రాకేశ్‌రెడ్డి తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. రాకేశ్‌రెడ్డికి

..మిగతా 2 లో

### 'సింహం సింగిల్ గానే వస్తుంది'

సీఎం కేసీఆర్ సింహం లాంటి వారని, సింగిల్ గానే వస్తారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాం కాబట్టే స్వేచ్ఛగా ఓట్లు అడగగలుగుతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదని, గతంలో నెహ్రూ, ఇందిరతోనూ కొట్లాడారని, ఇప్పుడు మోదీతో కొట్లాడుతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో సీఎంలు దొరికారని, కానీ ఓటర్లే దొరకలేదని ఎద్దేవా చేశారు. 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కరెంట్ సమస్యను పరిష్కరించలేక పోయిందని, పదవులు తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. పాలన మారితే మొత్తం గందరగోళం అవుతుందని, కొత్త వాళ్లకు అర్థమయ్యే సరికి ఉన్న కాలం గడిచిపోతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పరిస్థితి పూర్తిగా అర్థం చేసుకున్న వాళ్లు వస్తేనే మళ్లీ అభివృద్ధి బాగుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.



## కాక రేపుతున్న 'డీకే' లేఖ!

- 'ఫాక్స్‌కాన్' తరలించే కుట్ర అన్న కేటీఆర్
- అందుకే శివకుమార్ లేఖ రాశారని ఆరోపణ
- కర్ణాటక ప్రభుత్వం, టీ కాంగ్రెస్ నేతలపై ఫైర్..
- స్పందించిన కర్ణాటక డిప్యూటీ చీఫ్ మినిస్టర్
- ఫేక్ లేఖ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్



D.K SHIVAKUMAR
Deputy Chief Minister

Government of Karnataka
Room No : 336, 3rd Floor
Vidhana Soudha,
Bengaluru - 560 001

No: DCM/VDS/0/2023-24/481

Date: 25-09-2023

Mr. Young Liu
Chairman, Hon Hai Precision Industry Co. Ltd
(Foxconn Technology Group)

Dear Mr. Liu,

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఇప్పటికే కరెంట్ విషయంలో బీఆర్ఎస్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అవసరమైతే కర్ణాటకకు బస్సుల్లో తీసుకెళ్తామన్న కాంగ్రెస్ నేతల సవాళ్లు, బీఆర్ఎస్ నేతల కౌంటర్లతో డైలాగ్ వార్ పీక్స్‌కు చేరింది. ఆ వేడి కాస్త చల్లారిందనుకునేలోపే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేరుతో లేఖ రాజకీయ రచ్చకు కారణమైంది. తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. కర్ణాటక

..మిగతా 2 లో



## కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ చేయండి

- రీడిజైన్ పేరుతో కోట్ల రూపాయలు వృథా
- నిర్మాణం బాలేదు.. నిర్వహణలోనూ లోపాలు
- కేసీఆర్ ధనదాహానికి కాళేశ్వరం నాశనం
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ భారీ అవినీతికి పాల్పడినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు సీబీఐ విచారణకు ఆదేశించడం లేదని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగిపోవడానికి కారణం అవినీతేనన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పాలమూరురంగారెడ్డి, ప్రాణహిత చేవెళ్ల కాంగ్రెస్ హయాంలో చేపట్టినవేనని.. రీడిజైన్ పేరుతో కేసీఆర్ ప్రాజెక్టుల స్వరూపం పూర్తిగా మార్చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్లాది రూపాయలు దోచుకున్నారన్నారు.

**కాళేశ్వరం మొత్తం లోపాలే**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్లానింగ్ ,డిజైన్, క్వాలిటీ కంట్రోల్,

..మిగతా 2 లో



## సీపీఐకు 'కొత్తగూడెం' సీటు..

- ఒక ఎమ్మెల్సీ కూడా..!
- కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తు ప్రక్రియలో ట్విస్టుల మీద ట్విస్టులు..

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందడి ఊపందుకుంది. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కావడంతో టికెట్ దక్కిన ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. కానీ సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల వ్యవహారం కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కథకు త్వరలోనే శుభం కార్డు పడే సూచనలు కనిపిస్తున్నాయి. సీపీఐకు కొత్తగూడెం సీటును కేటాయించేందుకు

..మిగతా 2 లో



## రాజకీయ పరామర్శ

- చంద్రబాబును కలిసిన పవన్ కల్యాణ్
- రాజకీయ అంశాలపై చర్చ జరిగినట్టు సమాచారం

..మిగతా 2 లో



## బీఆర్ఎస్ లో చేరిన ఏనుగుల రాకేశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్‌గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. బీజేపీ వరంగల్ వెస్ట్ నుంచి టికెట్ ఆశించిన రాకేశ్ రెడ్డి టికెట్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలో బీజేపీకి రాజీనామా చేశారు. కాగా వరంగల్ వెస్ట్ టికెట్‌ను బీజేపీ రావు పద్మకు కేటాయించిన విషయం తెలిసిందే. రాకేశ్‌రెడ్డి బీజేపీ కి రాజీనామా చేసిన వెంటనే బీఆర్ఎస్ సీనియర్ నేతలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాకేశ్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు.

## కేసీఆర్ సీఎం కాకపోతే తెలంగాణ ఆగమే

మొదటిపేజీ తరువాయి

అన్నారు. 'న్యాయవాదులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కరోనా సమయంలో కాపాడిన వ్యక్తి, 250 మంది అడ్వకేట్లకు సముచిత గౌరవం కల్పించిన సీఎం కేసీఆర్ ఎవరి మీదనో ఎందుకు ఆధార పడాలి. కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉంటుంది.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో ఒక్క పైసా ఆశించకుండా తమకు అండగా నిలబడ్డ న్యాయవాదులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

**'అభివృద్ధి వారికి కనిపించట్లేదు'**

'హైదరాబాద్ లో ఉంటే అమెరికాలో ఉన్నట్లుందని రజినీకాంత్ అన్నారు. ఇక్కడ ఇల్లు కొనుగోలు చేయాలని అనిపిస్తోందని ఓ బీజేపీ నేత అన్నారు. హైదరాబాద్ లో అభివృద్ధి అందరికీ కనిపిస్తోంది కానీ ప్రతిపక్షాలకు కనిపించడం లేదు. కేసీఆర్ మళ్లీ గెలవకుంటే హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. కేసీఆర్ ను ఓడించేందుకు అంతా ఏకమవుతున్నారు. తెలంగాణ సీఎం ఎవరనేది ప్రజలు నిర్ణయించాలి. మోదీ, రాహుల్ కాదు. ఈ ఎన్నికల పోరాటం ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్యే జరుగుతోంది.' అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో సమ్మిళిత వృద్ధి ఉందని, రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రూ.10 లక్షల కోట్లకు చేరాయని, 24 వేల కొత్త పరిశ్రమలు తెలంగాణకు వచ్చాయని వివరించారు. 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చి, వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని కొనియాడారు.



## రాజకీయ పరామర్శ

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

మీకు బెయిలిచ్చింది దేనికోసం..? మీరు చేస్తున్నదేంటి..? అంటూ ఇటీవల హైకోర్టు చంద్రబాబుకి, ఆయన తరపు లాయర్లకు చీవాట్లు పెట్టినా పరిస్థితిలో ఏ మార్పు లేదు. పరామర్శల పేరుతో రాజకీయం మొదలెట్టారు చంద్రబాబు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి జనసేనాని పవన్ కల్యాణ్ వెళ్లి పరామర్శించారు. పవన్ వెంట నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. ఇది రాజకీయ భేటీ అని విమర్శలు వినపడుతున్నా.. అనారోగ్యంగా ఉన్న వ్యక్తికి పరామర్శ మాత్రమే అని టీడీపీ కవర్ చేసుకుంటోంది. చంద్రబాబుని పవన్ కలిస్తే ఓ రేంజ్ లో ప్రచారం చేసుకోవడం రెండు పార్టీలకు అలవాటు. కానీ ఎల్లో మీడియాకి కూడా ఫొటోలు తీసుకునే అవకాశం ఇవ్వకపోవడం ఇక్కడ విశేషం.

చంద్రబాబు బెయిల్ పై బయటకొచ్చాక సవాలక్ష కండిషన్లు అంటూ హడావిడి మొదలైంది. ఆయన ఆస్పత్రిలో ఉండాలని, లేదంటే ఇంట్లో ఉండాలని, ఫోన్లో మాట్లాడకూడదని, ర్యాలీల్లో పాల్గొనకూడదని, రాజకీయ సభలు, సమావేశాలు, చర్చలు ఏర్పాటు చేయకూడదని, సాక్షుల్ని ప్రభావితం చేయకూడదని పగడ్బందీగా నిబంధనలు పెట్టింది కోర్టు. కానీ జైలు బయటకు రాగానే చంద్రబాబు మైకు అందుకున్నారు. తాను ఎంత నిజాయితీ పరుడినో చెప్పే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ర్యాలీలు, స్వాగతాలు, హడావిడి అందరికీ తెలిసిందే. ఇదే విషయమై పెన్ డ్రైవ్ లో ఆధారాలను కోర్టుకి సబ్మిట్ చేసింది సీఐడీ. డీఎస్పీ స్థాయి అధికారులతో నిఘా అవసరం లేదని చెప్పిన కోర్టు.. అదే సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలంటూ చంద్రబాబు తరపు లాయర్లకు స్పష్టం చేసింది.

**అడుగడుగునా ఉల్లంఘనలు..**

చంద్రబాబు జైలునుంచి విడుదలైన సమయంలో పవన్ కల్యాణ్ ఇటలీలో ఉన్నారు. వరుణ్ తేజ్ వివాహానికి హాజరయ్యేందుకు ఆయన కుటుంబ సభ్యులతో కలసి ఇటలీ వెళ్లారు. అక్కడి నుంచి వచ్చీ రాగానే చంద్రబాబుని పరామర్శించడానికి ఆయన ఇంటికెళ్లారు. ఇక చంద్రబాబు శుక్రవారం గచ్చిబౌలిలోని ఆసియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) లో వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రెండు రోజుల తర్వాత ఆయన ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకోవాల్సి ఉంది.

## అంధకారంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్

మొదటిపేజీ తరువాయి

వల్లే వృధాగాపోతోందన్నారు. ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిల్వలేదన్నారు. వేలకోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు, ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. ప్రాజెక్టు నిర్మాణం శాస్త్రీయబద్ధంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇంజనీరుగా అవతారమెత్తి, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ప్రాజెక్టు గుదిబండగా మారిందన్నారు. రైతులకు ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సీబీఐ దర్యాప్తుకు అంగీకరించాలన్నారు. లక్షల కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు 20 అంశాలపైన డాటా అడిగితే రాష్ట్ర ప్రభుత్వం 11 అంశాలపైనే నివేదిక ఇచ్చిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## సీపీఐకు 'కొత్తగూడెం' సీటు..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ దాదాపుగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే మరీ ఒక్క సీటేనా? అని అనుకోకుండా, ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ కేటాయించేందుకు అంగీకారం కుదిరినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరు పార్టీల మధ్య అనేక సార్లు చర్చలు.. పార్టీల్లో అంతర్గతంగానూ చర్చలు.. నేడో రేపో తేల్చేస్తామంటూ ప్రకటనల మధ్య సాగిన పొత్తు వ్యవహారం ఈ నిర్ణయంతో దాదాపు కొలిక్కివచ్చినట్లే తెలుస్తోంది. అయితే దీనిపై జాతీయ స్థాయిలో ప్రకటన వెలువడాల్సి ఉంది.

## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్







మొదటిపేజీ తరువాయి

నాయకులకు రేవంత్‌రెడ్డి 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో రాయపర్తి , తొర్రూరు మండలాల్లో బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది.

పార్టీలో చేరిన అనంతరం ఎర్రబెల్లి ప్రధాన అనుచరుడు వరంగల్ డీసీసీబీ డైరెక్టర్, తొర్రూర్ పీఏసీఎస్‌చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కుటుంబ పాలన అయితే.. పాలకుర్తిలో దయాకర్‌రావు కులం పాలన అయ్యిందన్నారు. బీఆర్ఎస్‌పాలన, దయాకర్‌రావు వైఖరిపై విసుగెత్తిన పాలకుర్తి జనం ఆయనను ఓడించాలని నిర్ణయించుకున్నారన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. దయాకర్‌రావు మేకవన్నె పులి అని ఆయన మాటలు చెప్పడం తప్పా.. ఎవరినీ ఎదగనీయలేదని హరిప్రసాద్‌రావు ఫైర్‌అయ్యారు. ఎర్రబెల్లిని 15 ఏండ్లుగా భరించామని, ఇక భరించే ఓపిక లేదన్నారు. పాలకుర్తిలో యశస్వినీ రెడ్డి విజయం ఎప్పుడో ఖాయమైందని, మెజారిటీ 20 నుంచి 30 వేల వరకు వచ్చే అవకాశముందన్నారు. నియోజకవర్గంలో ఎర్రబెల్లి అభివృద్ధి కంటే దోచుకున్నదే ఎక్కువ అని హరిప్రసాద్‌రావు ఆరోపించారు.

పార్టీలో చేరిన వారిలో వరంగల్‌డీసీసీబీ డైరెక్టర్, తొర్రూర్ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, రాగన్నగూడెం సర్పంచ్, రాయపర్తి మండల సర్పంచ్ ల ఫోరం ప్రెసిడెంట్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఊకల్లు సర్పంచ్ కుంచారపు హరినాథ్, సోమారం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, తొర్రూర్ బీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ కేశవ్ యాదవ్, బీఆర్ఎస్వీ తొర్రూరు మండల ప్రెసిడెంట్ మేడి రాకేశ్‌గౌడ్, తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోడిరెక్కల దినేశ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్‌నాయకులు పున్నం మధు, మునిగేటి దర్గయ్య, మునిగేటి హుస్సేన్, తాటికాయల రాజు, మునిగేటి యశ్వంత్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ చేయండి

మొదటిపేజీ తరువాయి

ఆపరేషనల్ మేనేజ్ మెంట్ అంశాలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ప్రణాళిక ప్రకారం డిజైన్ చేయలేదు, డిజైన్ ప్రకారం నిర్మాణం లేదు, నిర్మాణం ప్రకారం నిర్వహణ లేదని ఆరోపించారు. కేసీఆర్ ధన దాహానికి కాళేశ్వరం బలైంది. మేడిగడ్డ కుంగింది... కేసీఆర్ పాపం పండిందన్నారు. తన మేధస్సుతో కాళేశ్వరం నిర్మాణం జరిగిందన్న కేసీఆర్... ఇప్పుడు దీన్ని చిన్నదిగా చూపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

**అంచనాలు పెంచేసి దోపిడీ చేశారు**

ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 38,500 కోట్ల నుంచి రూ .1లక్ష 51 వేల కోట్లకు అంచనాలను పెంచిందని.. నిర్మాణంలో నాణ్యత పాటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇంత జరిగినా సీఎం కేసీఆర్ కాళేశ్వరం పై నోరు మెదపలేదన్నారు. నిర్మాణంలో లోపాలు, అవినీతి జరిగిందనే ప్రభుత్వం వివరాలను దాచిపెట్టిందని విమర్శించారు. వేల కోట్లు నష్టం జరిగినా కేంద్రం సీబీఐ విచారణ ఎందుకు అదేశించడంలేదని రేవంత్ బీజేపీని ప్రశ్నించారు. బీఆరెస్ బీజేపీ కి ప్రొటెక్షన్ మనీ ఇస్తోంది.. అందుకే బీఆరెస్ ను బీజేపీ కాపాడుతోందన్నారు.

**ప్రాజెక్టు పరిస్థితిపై రాష్ట్రం ఎందుకు మాట్లాడటం లేదు?**

ప్రాజెక్టు పరిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నివేదిక విడుదల చేయడంలేదు?. ప్రాజెక్టులో లోపాలపై సీఎం ఎందుకు వివరణ ఇవ్వడం లేదు? ఎందుకు ప్రజల ముందుకు రావడం లేదు?సంబంధింత కంపెనీపై ఎందుకు విచారణకు ఆదేశించాలని చెప్పడంలేదు? అని ప్రశ్నించారు. టెండర్లు 80 వేల కోట్లు చూపించి రేవైజ్డ్ ఎస్టిమేట్ లో 1లక్ష 51 వేల కోట్లకు పెంచారని.. ఇప్పటికే ప్రాజెక్టుపై 1లక్షా 2వేల కోట్లు ఖర్చు చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ ఒక ఆర్థిక ఉగ్రవాది.. అతని కుటుంబం ఆర్థిక ఉగ్రవాద కుటుంబమన్నారు. వీరిని తక్షణమే శిక్షించాలి...దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలన్నారు.

**కేంద్రం తక్షణం విచారణ చేపట్టాలి !**

కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినతిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సాంకేతిక నిపుణులతో కమిటీ వేసి నివేదిక ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇతర రాష్ట్రాల సాంకేతిక నిపుణులతో ఒక కమిటీ వేయాలి...కేంద్ర ప్రభుత్వం, సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో కమిటీ ఉండాలన్నారు. సంపూర్ణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల మంత్రులైన హరీష్ రావు, కేసీఆర్ ను పదవుల నుంచి తొలగించాలని... కేంద్ర జలశక్తి మంత్రి షేకావత్ దీనిపై స్పందించాలన్నారు.

**అవినీతి కంపును మోదీ ఎలా భరిస్తున్నారు ?**

ప్రధాని ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు..కానీ ప్రాజెక్టులను పరిశీలించడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే మోదీ మెడిగడ్డను పరిశీలించి చర్యలు తీసుకోవాలి.. అవినీతి వాసన పడదంటున్న మోదీ ఈ కంపును ఎలా భరిస్తున్నారని ప్రశఅనించారు. జరిగిన లోపాలపై విచారణ చేపట్టాలని ప్రతిపక్షంగా కేంద్రాన్ని మేం డిమాండ్ చేస్తున్నామని.. అధికారంలోకి వచ్చాక మేం ఏం చేస్తామనేది అప్పుడు చెబుతామన్నారు. కోదండరాం ను తెలంగాణ వ్యతిరేకి అంటే.. తెలంగాణ ప్రజలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు

## కాక రేపుతున్న 'డీకే' లేఖ!

మొదటిపేజీ తరువాయి

తో కరెంట్ పంచాయితీ అలా ఆగిందే లేదో.. డీకే పేరుతో ట్రోల్‌అయిన లేఖ రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ లేఖను చూపిస్తూ కర్ణాటక ప్రభుత్వాన్ని, తెలంగాణ కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ , మున్సిపల్‌మంత్రి కేటీఆర్‌టార్గెట్‌చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని విమర్శించారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఫాక్స్‌కాన్ కంపెనీకి లేఖ రాశారని ఆయన మండిపడ్డారు. డీకే శివకుమార్ ఫాక్స్‌కాన్ కంపెనీకి అక్టోబర్ 25న ఓ లేఖ రాశారని, యాపిల్ ఎయిర్ పాడ్స్ పరిశ్రమను హైదరాబాద్ నుంచి బెంగళూరుకు మార్చాలని కోరారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని, హైదరాబాద్ నుంచి పరిశ్రమలను కాంగ్రెస్ ప్రభుత్వం సాయంతో బెంగళూరుకు తరలిస్తామని లేఖలో పేర్కొన్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పరిశ్రమలు తరలిపోతాయని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్‌మళ్లీ సీఎం కాకపోతే రాష్ట్రం ఆగం అవుతుందని కౌంటర్ ఇచ్చారు.

దీంతో వెంటనే సోషల్‌మీడియా వేదికగా స్పందించిన డీకే శివకుమార్‌ఫాక్స్‌కాన్ వివాదంపై క్లారిటీ ఇచ్చారు. అసలు ఆ లేఖ తాను రాయలేదంటూ ట్వీట్ చేశారు. కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే సైబర్ క్రైమ్‌కి కంప్లైంట్‌చేశామని కూడా పోస్ట్ డీకే శివకుమార్‌స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ బీఆర్ఎస్ పై విరుచుకుపడింది. ఫేక్ లేఖను పట్టుకుని అవాస్తవాలు ప్రచారం చేశారని మండిపడ్డారు.

**ఫేక్‌లేఖలు సృష్టిస్తున్నారన్నంటున్న కాంగ్రెస్..**

ఫేక్ లేఖలు సృష్టించి ప్రచారం చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. మంత్రి కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా ఫేక్ లేటర్ ను పట్టుకుని అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఓడిపోతారన్న భయంతో మంత్రి కేటీఆర్ ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. డీకే శివకుమార్ ఆ లెటర్ ఫేక్ అని క్లారిటీ ఇవ్వడంతో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఫేక్ ప్రచారంతోనే బీఆర్ఎస్ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇందుకోసం కొన్ని వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని అంటున్నారు. ఎంత ఫేక్ ప్రచారం చేసినా బీఆర్ఎస్ గెలిచే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ లేఖపై రాజుకున్న ఈ వివాదం ఇక్కడితో ముగుస్తుందా..? మరో టర్న్ తీసుకుంటుందా? అనేది వేచి చూడాలి..!

## కాళేశ్వరంతో 80 వేల కోట్ల ప్రజాధనం వృథా



**జగిత్యాల, విశాలభారతి:** కాళేశ్వరం ప్రాజెక్ట్ ( Kaleshwaram Project ) తో 80 వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల అభ్యర్థి ధర్మపురి అరవింద్ (Dharmapuri Arvind ) అన్నారు. శనివారం నాడు కోరుట్ల పట్టణంలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ మీడియాతో మాట్లాడుతూ..'' మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల డ్యామ్‌లలో క్వాలిటి లేదు. వీటిపై కేంద్ర బృందం నివేదిక ఇచ్చింది. రైతులంతా బీజేపీ పార్టీకి అండగా ఉండాలి.భగీరథ నీళ్లు ఎరుపు రంగులో వస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగరావు నన్ను కలిసిండు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు నర్సింగరావుకు ఉన్నాయి. కోరుట్లలో కేసీఆర్ అభ్యర్థి నర్సింగరావే..కేసీఆర్ గోర్లు, రేవంత్‌రెడ్డి బర్లు మింగేటోళ్లు వాళ్లతో ఈ ఎన్నికల్లో జాగ్రత్తగా ఉండాలి'' అని అరవింద్ పేర్కొన్నారు.



## అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

- **ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు**
- **రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్**

**విశాల భారతి, హైదరాబాద్:** అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్‌కోరారు. శనివారం సీపీ డీఎస్‌చౌహాన్‌ఆధ్వర్యంలో ఎలక్షన్‌నిర్వహణపై రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వ్యయ పర్యవేక్షకులు, ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర , రాచకొండ జాయింట్ సీపీ తరుణ్ జోషి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ అవినాష్‌మహంతి, రంగారెడ్డి కలెక్టర్ భారతి హోళీకేరి , మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పోట్రు , ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ ప్రకాశ్ మీనా, ప్రియ రంజన్ శ్రీ వాస్తవ, శంకర్ గుప్త, వినోద్ కుమార్, ఎక్సైజ్ శాఖ , జీఎస్టీ ఐటీ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి మేడ్చల్, మల్కాజ్గిరి, రంగారెడ్డి జిల్లాల అధికారులు, రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో తీసుకున్న భద్రతా చర్యలు, అవసరమైన చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, అక్రమ నగదు తరలింపు, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమ మద్యం వంటి వాటి మీద నమోదు చేసిన కేసులు మరియు ఎన్నికల బందోబస్తు సంబంధించిన మరియు ఇతర అంశాల గురించి చర్చించడం జరిగింది. రాచకొండ కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారితో పాటు, సమావేశానికి హాజరైన ఇతర అధికారులు తమ తమ శాఖల తరపున చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న భద్రతా చర్యల గురించి వివరించడం జరిగింది. రాచకొండ, సైబరాబాద్ ల పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను పకడ్బందీగా, పారదర్శకంగా CC కెమెరాలను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయించి ప్రొసీజర్ ప్రకారం డిస్ట్రిక్ట్ సర్వెలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీం లు విధుల్లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎల్ బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ఆదాయ పన్ను, జీఎస్టీ శాఖ, ఎక్సైజ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో దూసుకెళ్తున్న రియల్ భూమ్

## 30 శాతం పెరిగిన ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు

## రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు ఫుల్ డిమాండ్

**విశాలభారతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం దూసుకుపోతుంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కొంత మేర లావాదేవీలు స్తంభించిన డిమాండ్ ఏమాత్ర తగ్గడం లేదు. ఏటా పదుల సంఖ్యలో వస్తున్న భారీ ప్రాజెక్టులతో క్రయవిక్రయాలు భారీగానే సాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ చుట్టూరా రియల్ వ్యాపార రంగంలో జరుగుతూనే ఉన్నాయి. గడిచిన నెలలో ఏకంగా 6185 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు రిజిస్టర్ అయినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 45శాతం రెసిడెన్షియల్ విక్రయాలు జరుగుతున్నట్లుగా తేలింది. పెట్టుబడికి భరోసా, అధిక లాభాలను ఆశించి చాలా మంది రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాలు కూడా సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రాధాన్యతనివ్వడంతో నగరంలో క్రమంగా రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యత వస్తోందని రియల్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగానికి అత్యంత ఆదరణ పెరుగుతున్నది. మెరుగైన మౌలిక వసతులు, అంతర్జాతీయ స్థాయి కంపెనీల రాకతో నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. ఈ క్రమంలో రెసిడెన్సియల్, కమర్షియల్ ప్రాజెక్టుల క్రయవిక్రయాల జోరు కొనసాగుతుండటంతో హైదరాబాద్ భూములు హాట్ కేకులా మారుతున్నాయి. ముఖ్యంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులలో విశేషమైన స్పందన వస్తుంది. హైదరాబాద్‌లో గడిచిన సెప్టెంబర్ నెలలో ఏకంగా 6,185 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు రిజిస్టర్ కాగా, 2022తో పోలిస్తే 30 శాతం అధికమని నైట్ ఫ్రాంక్ ఇండియా గణాంకాలు చెబుతున్నాయి. గత నెలలో నమోదైన ఆస్తుల విలువ రూ.3,378 కోట్లని చెబుతుంది. రూ.25 నుంచి 50 లక్షల మధ్యనున్న ఆస్తుల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగాయని నైట్ ఫ్రాంక్ తెలిపింది.

**పెద్ద బిట్లకు ప్రాధాన్యత..**

1000 నుంచి 2000 చదరపు అడుగుల పరిధిలో ఉండే ఓపెన్ ఫ్లాట్ల రిజిస్టేషన్లు 71శాతం మేర పెరగగా, 500 నుంచి 1000 మధ్య రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తులు 14శాతానికి పడిపోయాయి. గతేడాదితో పోల్చితే 2శాతం తక్కువని ఉన్నాయని గణాంకాలు పేర్కొన్నాయి. తాజా గణాంకాలతో 2000 చదరపు అడుగుల పరిధిలో ఫ్లాట్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతుండానికి నిదర్శనంగా మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**శివారు జిల్లాలకు ఆదరణ..**

హైదరాబాద్ చుట్టూరా ఉన్న కొత్త జిల్లాలలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు నిలయంగా నిలుస్తున్నాయి. పెరిగిన పరిశ్రమలు, ఉపాధి అవకాశాలతో ప్రధాన నగరానికి నలువైపులా ప్రాజెక్టులు పట్టణం విస్తరిస్తోంది. ఈ క్రమంలో మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలో అత్యధికంగా 45 శాతం గృహ విక్రయాలు జరిగినట్లుగా తేలింది. ఆ తర్వాత 41 శాతం వాటాతో రంగారెడ్డి, 14 శాతం వాటాతో హైదరాబాద్ నిలిచాయి. హైదరాబాద్ జిల్లాలో ఆస్తుల విలువ బాగా పెరిగినట్లు నివేదిక తెలిపింది. డబుల్ బెడ్రూం ఫ్లాట్ల నుంచి ట్రిపుల్, క్వాడ్రపుల్ ఇండ్ల వైపు వెళ్లే కొనుగోలుదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లుగా తాజా అధ్యయనంలో స్పష్టమైంది.







# నూతనోత్తేజంతో రియల్ జోరు

## హైదరాబాద్ కేంద్రంగా రియల్ రంగ విస్తరణకు ప్రాధాన్యత

## నిర్మాణ రంగంలో ఆధునిక సాంకేతిక, వృత్తి నైపుణ్యాల వృద్ధిపై ప్రత్యేక దృష్టి

## రియల్ విస్తరణయే క్రెడాయ్ హైదరాబాద్ ప్రధాన లక్ష్యం

## రాజశేఖర్ రెడ్డి సారథ్యంలో కొలువుదీరిన నూతన కార్యవర్గం




**నూతన కార్యవర్గంలో...**

ఉపాధ్యక్షులుగా బి ప్రదీప్ రెడ్డి, సిజి మురళీ మోహన్, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీకాంత్ ఎన్నిక కాగా, కోశాధికారిగా మనోజ్ కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులుగా జి.నితీష్ రెడ్డి, క్రాంతికిరణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎ. వెంకట్ రెడ్డి, బి. జైపాల్ రెడ్డి, సంజయ్ కుమార్ బన్సల్ , సి. అమరేందర్ రెడ్డి, సుశీల్ కుమార్ జైన్, మోరిశెట్టి శ్రీనివాస్, ముసునూరు శ్రీరామ్, ఎన్.వంశీధర్ రెడ్డి నూతన కార్యవర్గంలో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కొత్తగా ఎన్నికైక కమిటీకి బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో... ఈ రంగంలో ఉత్పాదకతను పెంచేలా వృత్తి నైపుణ్యాలను పెంచేలా కార్యాచరణ అమలుతోపాటు, అందరికీ సొంతింటి కలలను సాకారం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు.

**విశాలభారతి, హైదరాబాద్ :**

కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) హైదరాబాద్ ఛాప్టర్‌కు నూతన సారథిగా రాజశేఖర్ రెడ్డి ప్రాతినిథ్యం వహించనున్నారు. ఎన్నికైన నూతన కమిటీ 20232025 వరకు కొనసాగనుంది. హైదరాబాద్ కేంద్రంగా క్రెడాయ్ కార్యకలాపాలను విస్తరించడంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి తోడ్పడతారు. కొత్త బృందానికి వి. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షుడిగా వ్యవహారించనుండగా, బి. జగన్నాథరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్ జైదీప్ రెడ్డి ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎన్నికయ్యారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రెడాయ్ హైదరాబాద్ నూతన ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. నూతన కమిటీ అజెండాను వివరించిన ఆయన.. హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి, విస్తరణకు చేపట్టనున్న ప్రణాళికలను వివరించారు.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులకు అనూహ్యమైన స్పందన వస్తోంది. తాజా నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరం 9నెలల్లో లగ్జరీ హౌజింగ్ గణనీయమైన వృద్ధి నమోదైతుంది. ఈ ఏడాదిలో మూడ్రో త్రైమాసికంలో 2.9 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవీలతో నగరం దేశంలోనే అత్యధిక కొత్త కార్యాలయాలను ఆకర్షించినట్లుగా వెల్లడైంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి ఉన్న డిమాండ్‌కు నిదర్శనమని అన్నారు. కమర్షియల్, రిటైల్, వేర్‌హౌజింగ్, రెసిడెన్షియల్ సెగ్మెంట్లలో డిమాండ్ క్రమంగా పెరుగుతుందన్నారు. దీంతో రానున్న రోజుల్లో ధరల పెరుగుదల, ఉద్యోగాల కల్పనకు కారణం అవుతుందన్నారు. రాష్ట్రానికి రియల్ ఎస్టేట్ ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా మార్చడానికి ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామన్నారు. సుస్థిరమైన అభివృద్ధిపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. స్వీయ సమృద్ధి కమ్యూనిటీలను అభివృద్ధి చేయడానికి గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను ఆచరణలోకి తీసుకువస్తామన్నారు. దీనికి తమ క్రెడాయ్ సభ్యులందరినీ ప్రోత్సహించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తద్వారా నగరంలో కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గుతుందన్నారు. మెరుగైన నిర్మాణ కార్యకలాపాలు, హైరైజ్ భవనాల నిర్మాణం, పర్యవేక్షణకు అవసరమైన తాజా సాంకేతికతల అంశాలపై నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెడతామన్నారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌ల రూపకల్పన, నిర్మాణం, పర్యవేక్షణలో ఏఐ, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునాతన టెక్నాలజీ వినియోగం అన్ని రంగాల్లో పెరిగిందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగంలోనూ వినియోగంపై దృష్టి పెడతామన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలలో నైపుణ్యం కలిగిన మానవశక్తి లభ్యతను నిర్ధారించడానికి ప్రభుత్వం, విద్యా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత హైదరాబాద్ నగరం స్థిరమైన అభివృద్ధిని సాధించిందని ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీ ఎన్ జైదీప్ రెడ్డి అన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలే కారణమని పేర్కొన్నారు. 2023 రెండవ త్రైమాసికంలో హైదరాబాద్ రెసిడెన్షియల్ సెగ్మెంట్‌లో 11శాతం వృద్ధిని నమోదు చేసిందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా ఉన్న సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ హైదరాబాద్ నగరంలో రియల్ వ్యాపారం గణనీయంగా పెరుగుతుందన్నారు. భూముల ధరలలో 16 శాతం మేర వృద్ధి నమోదైందన్నారు. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోల్చితే.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ అందుబాటులో ఉండే ఇండ్లను అందించడంలో ముందు వరుసలో ఉందన్నారు. దీంతొ గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులకు తొలి ప్రాధాన్యతగా హైదరాబాద్ మారిందన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధికి సూచిక నిలుస్తున్న హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంపొందించడానికి క్రెడాయ్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు.

సుస్థిర పాలన, మెరుగైన మౌలిక వసతులు, పర్యావరణ అనుకూలతలతో హైదరాబాద్ నగరానికి అత్యంత డిమాండ్ వస్తోందని క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ బి. జగన్నాథరావు పేర్కొన్నారు. దీంతో పెట్టుబడులు, కంపెనీలు ఆకట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకుంటుందన్నారు. ఈ కారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, ఫలితంగా కొనుగోలుదారులు, పెట్టుబడిదారులకు డెస్టినీగా మారిందన్నారు. ధృడమైన వ్యాపార, వాణిజ్యం, ఐటీ, ఫార్మా వ్యవస్థలతో అనేక అంతర్జాతీయ సంస్థలు, స్టార్టప్‌లు నగరంలో ప్రధాన కార్యాలయాలను స్థాపించేందుకు ప్రాధాన్యతనిస్తున్నాయి. దీంతో హైదరాబాద్ కేంద్రంగా కమర్షియల్ స్పేస్ వినియోగం గణనీయంగా పెరుగుతుందన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
4
ఆదివారం,
05.11. 2023
హైదరాబాద్



తొలి ఎమ్మెల్యే ఎస్వీకే ప్రసాద్


రెండో ఎమ్మెల్యే
నెమురుగొమ్ముల యతిరాజారావు


మూడో ఎమ్మెల్యే
నెమురుగొమ్ముల విమలా దేవి


నాలుగో ఎమ్మెల్యే
కుందూరు మధుసూదన్ రెడ్డి


ఐదో ఎమ్మెల్యే
నెమురుగొమ్ముల సుధాకర్ రావు

# పాలకుర్తి పాలకులు వీళ్లే


ఆరో ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు


ఏడు వ్యక్తి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి విశాల భారతి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ప్రధాన పార్టీల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అభ్యర్థులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు అయ్యారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాలుగో సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించిన ఝాన్సీరెడ్డికి పౌరసత్వం సమస్య వల్ల టికెట్ లభించకపోగా ఆమె స్థానంలోఆమె కోడలు యశస్విని రెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగారు. ఇక మరో ప్రధాన పార్టీ అయిన బీజేపీ నుంచి లేగా రామ్మోహన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు పాలకుర్తి (నాటి చెన్నూరు) నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేలుగా గెలిచిన వ్యక్తులు ఎవరు అనే చర్చ నడుస్తోంది. ఈ సందర్భంగా పాలకుర్తి (నాటి చెన్నూరు) నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వ్యక్తుల గురించి విశాల భారతి స్పెషల్ స్టోరీ ఇది.

తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంలో విలీనం కాకముందు 1952లో మొదటిసారి రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. పాలకుర్తి ప్రాంతం అప్పుడు నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న ఇప్పుగూడెం నియోజకవర్గంలో అంతర్భాగంగా ఉండేది. 1952లో మొదటిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) తరపున ఇప్పగూడెం నియోజకవర్గం నుంచి విఠల్ రావు తన సమీప అభ్యర్థి నారాయణ రావుపై 5 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికలో మొత్తం 25 వేల ఓట్లు పోల్ కాగా విఠల్ రావుకు 15 వేల ఓట్లు, నారాయణ రావుకు 10 వేల ఓట్లు పడ్డాయి. దీంతో విఠల్ రావు 5 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**చెన్నూరు నియోజకవర్గం ఏర్పాటు..**

1956లో తెలంగాణ ప్రాంతం ఆంధ్ర ప్రాంతంలో విలీనం అయ్యి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఈ క్రమంలోనే 1957లో చెన్నూరు నియోజకవర్గం ఏర్పడింది. చెన్నూరు నియోజకవర్గం ఏర్పడ్డాక 1957లో మొదటిసారి జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్ నుంచి ఎస్వీకే ప్రసాద్ అనే వ్యక్తి నెమురుగొమ్ముల యతిరాజారావు పై గెలిచారు. అనంతరం 1962లో జరిగిన ఎన్నికల్లో ఎన్.యతిరాజారావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాములుపై విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రెబల్ గా పోటీ చేసినందుకు పార్టీ యతిరాజారావును 6 ఏండ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించింది. 1962 నుంచి 1967 వరకు ఎమ్మెల్యేగా పని చేసిన యతిరాజారావుకు.. 1967లోనూ బహిష్కరణ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించింది. కానీ తను సూచించిన వ్యక్తికి టికెట్ ఇస్తామని పార్టీ అధిష్టానం స్పష్టం చేసింది. దీంతో ఈ ఎన్నికల్లో యతిరాజారావు తన సతీమణి విమలా దేవిని బరిలోకి దింపారు. కమ్యూనిస్టు పార్టీ నుంచి పోటీ చేసిన నల్ల నరసింహులుపై విమలా దేవి విజయం సాధించారు. అనంతరం 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విమలా దేవికే మళ్లీ టికెట్ ఇచ్చింది. అయితే ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు మధుసూదన్ రెడ్డి విమలా దేవిని ఓడించారు. విమలాదేవిపై లేనిపోని ఆరోపణలు చేసి గెలిచారంటూ యతిరాజా రావు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. 1975లో మధుసూదన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దీంతో ఆ ఏడాది చెన్నూరు నియోజకవర్గానికి బై ఎలక్షన్ జరిగింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యతిరాజా రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**యతిరాజారావు ఏకఛత్రాధిపత్యం..**

1975లో జరిగిన ఉప ఎన్నికలో తిరిగి ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్.యతిరాజా రావు చెన్నూరు నియోజకవర్గంలో ఏకఛత్రాధిపత్యం చెలాయించారు. 1975 నుంచి 1999 వరకు వరుసగా గెలుస్తూ నియోజకవర్గంపై తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించారు. ఈ క్రమంలోనే ఆయన రెండు సార్లు మంత్రిగా కూడా పని చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదున్నా.. చెన్నూరులో మాత్రం యతిరాజారావుదే హవా. వరుసగా 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన యతిరాజారావు చెన్నూరు నియోజకవర్గంపై చెరగని ముద్ర వేశారు.

**తండ్రి స్థానంలో కుమారుడు..**

1975 నుంచి 1999 వరకు 24 ఏళ్ల పాటు చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా కొనసాగిన యతిరాజా రావుకు ఆయన కుమారుడు డాక్టర్ ఎన్.సుధాకర్ రావు రూపంలో బ్రేక్ పడింది. వృద్ధాప్యం కారణంగా యతిరాజారావు తప్పుకోవడంతో 1999లో ఎన్నికల్లో ఆయన తనయుడు డాక్టర్ సుధాకర్ రావు టీడీపీ తరపున పోటీ చేశారు. ఇక కాంగ్రెస్ నుంచి కుందూరు మధుసూదన్ రెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ సుధాకర్ రావుకు 61,087 ఓట్లు రాగా.. మధుసూదన్ రెడ్డికి 56,598 ఓట్లు పోలయ్యాయి. దీంతో 4,328 ఓట్ల మెజారిటీతో సుధాకర్ రావు విజయం సాధించారు. 1999 నుంచి 2004 వరకు చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు.. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

**'నెమురుగొమ్ముల' ఆధిపత్యానికి దుగ్యాల చెక్..**

చెన్నూరు నియోజవర్గం ఏర్పడిన నాటి నుంచి నెమురుగొమ్ముల కుటుంబం నియోజకవర్గంలో ఏకఛత్రాధిపత్యం చెలాయించింది. నెమురుగొమ్ముల యతిరాజారావు నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది 29 ఏళ్లపాటు పాలించారు. మధ్యలో ఆయన సతీమణి 5 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. ఇక యతిరాజారావు పెద్ద కుమారుడైన డాక్టర్ సుధాకర్ రావు ఒక దఫా ఎమ్మెల్యేగా గెలిచి 5 ఏళ్లు పాలించారు. ఈ రకంగా నెమురుగొమ్ముల కుటుంబం 39 ఏళ్లపాటు చెన్నూరు నియోజకవర్గంపై తిరుగులేని పెత్తనం చెలాయించారు. అయితే వారి ఆధిపత్యానికి దుగ్యాల శ్రీనివాసరావు చెక్ పెట్టారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన దుగ్యాల శ్రీనివాసరావు సిట్టింగ్ ఎమ్మెల్యే (టీడీపీ)గా ఉన్న డాక్టర్ సుధాకర్ రావును ఓడించి నెమురుగొమ్ముల కుటుంబ ఆధిపత్యానికి ఫుల్ స్టాప్ పెట్టారు.

**పాలకుర్తి నియోజవర్గం ఏర్పాటు.. ఎర్రబెల్లి హ్యాట్రిక్**

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా చెన్నూరు స్థానంలో 2009లో పాలకుర్తి నియోజకవర్గం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో పాలకుర్తి నుంచి ఎర్రబెల్లి దయాకర్ రావు టీడీపీ తరపున పోటీ చేయగా.. కాంగ్రెస్ నుంచి దుగ్యాల శ్రీనివాసరావు బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు 65,280 ఓట్లు పోలవ్వగా.. దుగ్యాలకు 62,617 ఓట్లు వచ్చాయి. దీంతో 2,663 ఓట్ల స్వల్ప మెజారిటీతో ఎర్రబెల్లి విజయం సాధించారు. ఇక ఈ ఎన్నికల నుంచి పాలకుర్తి నియోజకవర్గంపై ఎర్రబెల్లి హవా మొదలైంది. అనంతరం 2014లో జరిగిన ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి దుగ్యాలపై 4,313 ఓట్ల మెజారిటీతో ఎర్రబెల్లి దయాకర్ రావు రెండోసారి విజయం సాధించారు. 2016లో ఎర్రబెల్లి దయాకర్ రావు టీడీపీని వీడి టీఆర్ఎస్ లో చేరారు. అనంతరం 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డిపై 53,009 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. ఈ క్రమంలోనే ఆయన కేసీఆర్ కేబినెట్ లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.



**ఈసారి ఎమ్మెల్యే అయ్యేది ఎవరో?**

ప్రస్తుతం పాలకుర్తి నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నుంచి నాలుగోసారి గెలిచేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేయగా.. మొదటిసారి గెలిచేందుకు ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి కోడలు, కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయనే ధీమాలో మంత్రి ఎర్రబెల్లి ఉండగా.. ప్రభుత్వ వైఫల్యాలే తనను గెలిపిస్తాయంటూ యశస్విని రెడ్డి నమ్మకంతో ఉన్నారు. ఇక బీజేపీ నుంచి లేగ రామ్మోహన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. అలాగే బీఎస్పీ నుంచి సింగారం రవీంద్ర పోటీ చేస్తున్నారు. ఇక పాలకుర్తి నుంచి ఎమ్మెల్యే అయ్యేది ఎవరో తెలియాలంటే డిసెంబర్ మూడో తారీఖు 1వరకు ఆగాల్సిందే.



## దొర కమీషన్ల కాళేశ్వరం.. పేరు గొప్ప ఊరు దిబ్బ..

- మేడిగడ్డ బ్యారేజ్‌పిల్లర్ దస్కడంపై షర్మిల ఫైర్
- రూ.1. 27 లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టినట్లు?
- 'కాళేశ్వరం'పై దర్యాప్తు కమిషన్ వేయాలని డిమాండ్

**విశాల భారతి, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగడంపై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ''పేరు గొప్ప ఊరు దిబ్బ లెక్కుంది దొరగారి కమీషన్ల కాళేశ్వరం దుస్థితి. నా రక్తం, నా చెమట అని కల్లబొల్లి మాటలు చెప్పి.. కట్టింది ప్రాజెక్ట్ కాదు పేక మేడ అని బయట పడ్డది. తెలంగాణ ప్రజల సంపద 1.27 లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టినట్లు? ఏం ఉద్ధరించినట్లు? మేడిగడ్డ బ్యారేజ్ పై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్టు. మీ మెగా అవినీతికి,మెగా పనితనానికి నిదర్శనం. వందల ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండాల్సిన బ్యారేజ్‌లు.. కట్టిన నాలుగేళ్లకే ముక్కలైన ఘనత ప్రపంచలోనే మన మెగా కేసీఆర్ కే దక్కింది'' అంటూ వైఎస్సార్టీపీ చీఫ్ ఎద్దేవా చేశారు. 80 వేల పుస్తకాలు చదివిన దొర మెగా ఇంజినీరింగ్ పనితనం ప్రపంచానికి తెలిసిందన్నారు. లోపాలు కళ్లముందు కొట్టొచ్చినట్లు కనపడుతుంటే.. దొర లక్ష కోట్ల దోపిడీ జనాలకు అర్థమైతుంటే.. బీటలు బారడం కామనట... నెర్రెలు రావడం సహజమట అంటూ మండిపడ్డారు. ఇంతకాలం జనాలను మభ్యపెట్టింది చాలు కేసీఆర్ అని అన్నారు. తమరి దోపిడీ పాపం పండిందని.. అవినీతికి కాలం చెల్లిందన్నారు. తిన్నదంతా కక్కించే దాకా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వెంటనే ఒక దర్యాప్తు కమీషన్‌ను వేయాలని.. జరిగిన అవినీతిపై విచారణ తక్షణం చేపట్టాలని మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.



## సీపీఐకు 'కొత్తగూడెం' సీటు..

- ఒక ఎమ్మెల్సీ కూడా..!
- కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తు ప్రక్రియలో ట్విస్టుల మీద ట్విస్టులు..

**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందడి ఊపందుకుంది. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కావడంతో టికెట్ దక్కిన ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. కానీ సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల వ్యవహారం కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కథకు త్వరలోనే శుభం కార్డు పడే సూచనలు కనిపిస్తున్నాయి. సీపీఐకు కొత్తగూడెం సీటును కేటాయించేందుకు కాంగ్రెస్ దాదాపుగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే మరీ ఒక్క సీటేనా? అని అనుకోకుండా, ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ కేటాయించేందుకు అంగీకారం కుదిరినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరు పార్టీల మధ్య అనేక సార్లు చర్చలు.. పార్టీల్లో అంతర్గతంగానూ చర్చలు.. నేడో రేపో తేల్చాస్తామంటూ ప్రకటనల మధ్య సాగిన పొత్తు వ్యవహారం ఈ నిర్ణయంతో దాదాపు కొలిక్కివచ్చినట్లే తెలుస్తోంది. అయితే దీనిపై జాతీయ స్థాయిలో ప్రకటన వెలువడాల్సి ఉంది.

## బీసీని సీఎం చేసే దమ్ముందా?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి లక్ష్మణ్ సూటి ప్రశ్న
- అధికారంలోకి రాగానే సబ్‌ప్లాన్ తెస్తామని స్పష్టం

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంను చేస్తామని కేంద్రం హోం మంత్రి అమిత్ షా ప్రకటించారని, ఆ నిర్ణయాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నాయని బీజేపీ ఎంపీ, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనలో బీసీలను అన్ని విధాలుగా అణచివేశారని, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని ఆరోపించారు. 'బీసీ వ్యక్తి సీఎం అయ్యేది లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు' అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అవహేళన చేశారని గుర్తు చేశారు. బీసీల అభ్యున్నతి కోసం ఒక్క కమిషన్ కూడా వేయని కాంగ్రెస్ ఇప్పుడు వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని సీఎంగా చేస్తామని, బీఆర్ఎస్ కానీ, కాంగ్రెస్ కానీ చెప్పగలవా.? అంటూ నిలదీశారు.

**'ఏకైక పార్టీ బీజేపీ'**

బీసీల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ బీజేపీ అని లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీసీల సాధికారత కోసం కట్టుబడి ఉన్నామని, బీజేపీ ప్రకటించిన 88 మంది అభ్యర్థుల్లో 31 మంది బీసీలకు టికెట్లు కేటాయించామని చెప్పారు. అధికారంలోకి రాగానే బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 7న బీసీ ఆత్మగౌరవ సభ, 11న ఎస్సీ వర్గీకరణపై సభ ఉంటుందని వివరించారు. ప్రధాని మోదీ ఈ సభలకు హాజరవుతారని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రధాని మోదీ పర్యటన ఖరారు**

తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. ఆయన నవంబర్ 7న రాష్ట్రానికి రానున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీజేపీ బీసీ ఆత్మగౌరవ సభలో పాల్గొననున్నారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీ నుంచి నేరుగా ప్రత్యేక విమానంలో సాయంత్రం 5:05 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఎల్బీ స్టేడియానికి వచ్చి, 5:30 నుంచి 6:10 వరకూ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సభ ముగించుకుని 06:35కు తిరిగి ఢిల్లీ పయనమవుతారు. ఈ క్రమంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, ఈ సభను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, దాదాపు లక్ష మందితో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. బీజేపీ ప్రతినిధుల బృందం సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.



## విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్,బిజెపి..

**పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్.**

హైదరాబాద్,విశాల భారతి:గత పది ఏండ్ల కాలంగా విద్యార్థులు, నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిన బీఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్ అన్నారు. శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో విద్యానగర్ లోని మార్క్స్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి మహేష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబించాయని విమర్శించారు. గత పది ఏండ్ల కాలంగా బీఆర్ఎస్ సర్కార్ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి వేలాదిమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురి చేసిందని మండి పడ్డారు.నేటికీ విద్యార్థులకు ఇవ్వవలసిన 5135 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇంకోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీచైతన్య,నారాయణ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తూ కోట్లాది రూపాయల విద్య వ్యాపారానికి అనుమతి నిచ్చిందని ఆరోపించారు. ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యారంగాన్ని తమ మంత్రులు,ఎమ్మెల్యేలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. నిరుద్యోగుల బాధ రాష్ట్రంలో వర్ణనాతీతమని,బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కోర్టులో ఆగి పోయాయన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థులు తీవ్రమైన మానసిక వేదనకు గురయ్యారని తెలిపారు. లీకేజీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించినా కూడా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకుండా నేడు మళ్లీ నిరుద్యోగుల ఓట్ల కోసం టీఎస్పీఎస్సీ లో తప్పు జరిగిందని మళ్లీ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని చిలుక పలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు.నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే అనాడే ఎందుకు చేయలేక పోయిందని ప్రశ్నించారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొచ్చి విద్యార్థులకు విద్యను మరింత దూరం చేస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందని అన్నారు. అన్ని రంగాలను ప్రవేట్ పరం చేస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని విమర్శించారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బయటకు ఒకరికి ఒకరు వ్యతిరేకం అన్నట్లు నటిస్తూ లోపాయికారిగా ఒప్పందం ప్రకారం పని చేస్తున్నాయన్నారు. అవినీతి నియంత్రిత్వ బీఆర్ఎస్ పార్టీ మతోన్మాద కార్పోరేట్ అనుకూల బిజెపి పార్టీకి బీ టీం గా తయారయిందన్నారు. ఈ రెండు పార్టీలు విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేశాయని అందుకే రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్, ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి శ్రీను, జిల్లా నాయకులు శివ, అసిఫ్, గణేష్,నరేష్,లక్ష్మణ్,సందీప్,దనుజయ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పది లక్షల వరకు ఉచిత వైద్యం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వార 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా భీమ్‌గల్ మండలం కుప్కల్, జాగిర్యాల్,వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని,ఒకే కాంటాక్టర్ ను పెట్టుకోని దోపిడి చేసారని తెలిపారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆడబిడ్డలకు 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు సాయం అందిస్తామని తెలిపారు.మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు.చేయూత పథకం ద్వారా పింఛను 4వేలు రూపాయాలు అందిస్తామని తెలిపారు.నియోజకవర్గంలో అక్రమాలు జరుగుతున్నాయని అహం కారం పెరిగిపోయిందని అన్నారు.ఒక్క సారి అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా మద్దెల శ్రీనివాస్

**బెల్లంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షులు సునీల్ యాదవ్ బెల్లంపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గా మద్దెల శ్రీనివాస్ ని అధికారికంగా ప్రకటించడం జరిగింది. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పది నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఫారం లు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే అభ్యర్థులు మద్దెల శ్రీనివాస్ ని కలిసి బి ఫారంల కోసం సంప్రదించగలరాని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ తెలిపారు.




..మిగతా 4 లో




# వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేరిక

**మంచిర్యాల,విశాలభారతి:** మందమర్రి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి నివాసంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ నేత, పెద్ద పల్లి మాజీ ఎంపీ జి.వివేక్ వెంకటస్వామి, ఆయన కుమారుడు వంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాలకు, పట్టణాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు, కార్యకర్తలు, ఆటో యూనియన్, పలు కులసంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ క్యాతనపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఎండి.అబ్దుల్అజీజ్ మద్దతు పలికారు. మందమర్రికి చెందిన మందమర్రి ఎంపీపీ బొలిశెట్టి కనుకయ్య, మాజీ సర్పంచి కిష్టనావు, చిర్రకుంట సర్పంచి ఓడ్నాల కొమురయ్య, మాజీ సర్పంచి గోదారి రాజేశ్, మాజీ ఎంపీటీసీలు రాంటెంకి విజయ్య, దుర్గం కుమార్, వార్డు మెంబర్లు ఓడ్నాల రజిత, బూనేని మంజుల, రాంటెంకి తిరుపతి, దుర్గం సమేందర్, రాష్ట్ర లీడర్ గుడ్ల రమేశ్, అర్జున్, కాసర్ల శ్రీనివాస్, ఎండి. జలీల్, మంద తిరుమల్రెడ్డి, గజె రవి, మహాదేవుని రమేశ్, మందమర్రి టౌన్ బీజేపీ జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, బిజేవైఎం ప్రెసిడెంట్ ఓరుగంటి సురేందర్, మేకల తిరుపతి, గద్దె రాములు, మందమర్రి ఆటో యూనియన్ డ్రైవర్స్, ఓనర్స్ బాధ్యులు, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్,విశాలభారతి:** సిర్గాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్,యువనేత సాగర్ షేట్కార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యువకులు గొల్ల బుచ్చన్న, దేవకత్తి రాజు, పవన్ గౌడ్, వాషిమ్, ఫెరోజ్, వాజీద్, అల్తాఫ్, వాహిద్ గార్ల లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లన్న పటేల్, గాని భాయ్, శంకరాయ్యస్వామి, నాందేవ్, భూమ్ గోండా, చేంధ్య నాయక్, బాల్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా జరిగిన పద్మశాలీల అలైబలై కార్యక్రమం

బెల్లంపల్లి,విశాలభారతి: గత వారం రోజులుగా అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన బెల్లంపల్లి పట్టణం పద్మశాలీల అలాయి బలాయి కార్యక్రమం శనివారం పద్మశాలి ఫంక్షన్ హాల్లో అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందికట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ ప్రస్తుత అభ్యర్థి దుర్గం చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ వెంకటస్వామి, బిజెపి అభ్యర్థి అమ్రాజుల శ్రీదేవి,లు హాజరై పద్మశాలీల అలైబలై కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పద్మశాలీలందరూ మహిళలతో సహా భక్తిశ్రద్ధలతో హాజరై, జై మార్కండేయ, జై జై మార్కండేయ, జై పద్మశాలి, జై జై పద్మశాలి, అనే నినాదాలతో హోరెత్తించారు, అనంతరం పసుపు పచ్చని కండువాలను ఒకరికొకరు కప్పుకొని అలై బలై కార్యక్రమాన్ని కొనసాగించారు. మనం ఎంతో మనకంతా అనే నినాదంతో రానున్న రోజుల్లో అసెంబ్లీలో పద్మశాలీల సంఖ్య ఉండాలని అంటూ అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో " ఓ పద్మశాలి", " నా పేరు పద్మశాలి", అంటూ పాడిన పాటలు స్థానిక పద్మశాలీయులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మాజీ మున్సిపల్ చైర్మన్ పసుల సునీత మహేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది చిప్ప మనోహర్, అడ్వకేట్ సాయి, ధీకొండ రాజలింగు, బంక రమేష్, అడిచర్ల రాజమల్లు, కంకటి శ్రీనివాస్, స్థానిక పద్మశాలి వ్యాపారస్తులు, పద్మశాలి మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# అక్రమ మద్యం పట్టివేత

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలొ శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో పాత బస్టాండ్ ఏరియా నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా జునుగిరి సతీష్ , నివాసం: చాకేపల్లి, బెల్లంపల్లి మండలం కు చెందిన వ్యక్తి IMFL మద్యం సీసాలు 1) ఐబీ 90 ML బాటిల్స్10 మరియు ఆఫీసర్స్ ఛాయిస్ 90 ML బాటిల్స్ 20 వాటి మొత్తం విలువ రూ 2700/ లను సంచిలో పెట్టుకుని తన ఇంటికి తీసుకువెళ్తుండగా పట్టుకొని విచారించగా తాను గత కొన్ని నెలలుగా తన ఇంటి నందు బెల్ట్ షాప్ నడుపుతూ మద్యం అమ్ముచున్నట్లు తెలుపగా పంచనామా నిర్వహించిన అనంతరం అట్టి వ్యక్తిని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిపై కేసు నమోదు చేయనైనది. శనివారం మధ్యాహ్నం 6 గంటల సమయంలో పాత బస్టాండ్ ఏరియా నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా కాటం నాగరాజు, నివాసం: హనుమాన్ బస్తీ, బెల్లంపల్లి మండలం కు చెందిన వ్యక్తి



IMFL మద్యం సీసాలు 1) డెక్కన్ బ్లూ 180 ML బాటిల్స్14 మరియు ఆఫీసర్స్ ఛాయిస్ 90 ML బాటిల్స్11 వాటి మొత్తం విలువ రూ 3200/ లను సంచిలో పెట్టుకుని తన ఇంటికి తీసుకువెళ్తుండగా పట్టుకొని విచారించగా తాను గత కొన్ని నెలలుగా తన ఇంటి నందు బెల్ట్ షాప్ నడుపుతూ మద్యం అమ్ముచున్నట్లు తెలుపగా పంచనామా నిర్వహించిన అనంతరం అట్టి వ్యక్తిని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిపై కేసు నమోదు చేయనైనది.




# మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం**

సైదాపూర్,విశాలభారతి: మండలం లోని జాగిరిపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం శనివారం అదుపులోకి తీసుకున్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తి నుండి రూ 2240 విలువగల మద్యం బాటిలను ఎస్ఐ ఎస్సై జన్ను ఆరోగ్యం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రాజయ్య (72) పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి తహసిల్దార్ దూలం మంజుల ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే

**బీజేవైఎం మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ.**




**సైదాపూర్,విశాలభారతి:** రక్త దానం చేస్తే..ప్రాణ దానం చేసినట్టేనని , రక్త దాతలు దైవ సమానులుగా తులతూగు తారని, అందుకే ఆరోగ్య వంతులు ఏటా 3 పర్యాయాలు రక్తదానం చేయవచ్చు నని బీజేవైఎం మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ అన్నారు. కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఏబి నెగిటివ్ రక్తం అవసరం ఉన్నదని వారి బంధువులు తెలుపగా నేనున్నానని ఆస్పత్రికి వెళ్లి 14వ సారి రక్త దానం చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన వల్ల ఒకరి ప్రాణం కాపాడగలిగే అరుదైన అవకాశం కేవలం రక్త దానం తో మాత్రమే దక్కుతుందని అన్నారు. రక్త దానం చేసే విషయం లో చాలా మట్టుకు కొందరు రక రకాల అపోహలు కలిగి, అసమగ్ర సమాచారం తో, సరైన అవగాహన లేక రక్తం దానం చేయాలని ఉత్సాహం ఉన్నా ,భయంతో వెనకడుగు వేస్తారని అన్నారు. మధు మేహం ఉన్న డయాబెటిక్ వ్యక్తులు, రక్త హీనత ఉన్న వారు గాకుండా సాధారణంగా ఆరోగ్యం గా ఉన్న వారు ఎవ్వరైనా సంవత్సరానికి రెండు లేదా మూడు పర్యాయాలు అవకాశం అన్వేషించి మరీ రక్త దానం కోసం తాము సమాయత్తం కావడమే గాక ఇతరులను సైతం రక్త దానం కోసం ప్రేరేపించాలి అని సూచించారు.

## నేడు ఆమనగల్లుకు మంత్రికేటీఆర్

**విశాలభారతి,అమనగల్లు:** ఆమనగల్లు పట్టణానికి ఆదివారం మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్నట్లు కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారని ఆయన వివరించారు. సభాస్థలి కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఆయన శనివారం సాయంత్రం పరిశీలించారు. సభ ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు పత్య నాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారం లో దూసుకుపోతున్న చిన్నయ్య

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం పెద్దనపల్లి ప్రచారంలో భాగంగా దుర్గం చిన్నయ్య కు ఆడపడుచులు హారతులతో స్వాగతం పలికారు అనంతరం శాలువాతో సత్కరించారు. దుర్గం చిన్నయ్య, ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని ప్రశ్నించిన యువకుడు



**నారాయణ్ ఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండలం తుమ్నూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిని పండరి అనే యువకుడు ప్రశ్నించాడు. మా గ్రామంలో మోరీలు లేవని, రోడ్లు అసలే బాగాలేవని ఏం చేశారన్నాడు. దీంతో కంగుతిన్న బిఆర్ఎస్ నాయకులు పండరిని సముదాయించి అక్కడ కూర్చోబెట్టారు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తను ఆ గ్రామానికి చేసిన పనులను గురించి వివరించారు.



# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- **వడ్లకు బోనస్ ఇస్తాం**
- **ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి**

**ఆర్మూర్, విశాలభారతి:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యానించారు శనివారం ఆర్మూర్ మండలంలోని పిప్రి, మంథని, అందాపూర్, మగ్గిడి, ఖానాపూర్ ,గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఈక్కడ ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు టిఆర్ఎస్ పాలనలో ఇక్కడి గ్రామాలు రూపు రేఖలు మారలేవని ఎద్దేవా చేశారు అదేవిధంగా అధికారంలోకి రాగానే వడ్లకు 500 బోనస్ పసుపుకు 12000 2 లక్షల రుణమాఫీ 15000 పెట్టుబడి సాయం ఇస్తామని అన్నారు జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇక్కడి గ్రామాలను అభివృద్ధి చేయకుండా విస్మరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో మారా చంద్రమోహన్ యాలసాయిరెడ్డి కోల వెంకటేష్ విట్టం జీవన్ చిన్నారెడ్డి సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేతకానీలని చైతన్య పరుస్తున్న కలాలి నర్సయ్య



**బెల్లంపల్లి, విశాలభారతి:**బెల్లంపల్లి నియోజకవర్గం లోని నేతకానీ వాడలు గ్రామాలలో కలిపి మొత్తం ఓటర్ల సంఖ్య 32 వేల పై చిలుకులు ఉన్నాయని నేతకానీ సామజిక వర్గం నుండి మూడవసారి ముచ్చటగా గెలిపించాలని కలాలి నర్సయ్య, గ్రామ గ్రామాలు తిరుగుతూ నేతకానీ లను చైతన్య పరుస్తూ 60 సంసారల నుండి నేతకానీ సామజిక వర్గం నుండి ఏ రాజకీయ పార్టీలు గుర్తుంచలేదని 2014 నుండి ఇప్పటి వరకు కేసిఆర్ గుర్తించిండని తన మేలుని మరువద్దని రెండు సార్లు మా నేతకానీ సమాజాన్ని ఆత్మ గౌరవాన్ని పెంచిన మన దుర్గం చిన్నయ్య, కుకుడిబుజంగా ఉంటూ కలాలి నర్సయ్య వారు వారి బృందం కలిసి మూడోవసారి కుడా అధిక మెజారిటీతో గెలిపించి చట్ట సభలో పంపించాలని నేతకానీ ఐక్యతని ఆత్మ గౌరవాన్ని పెంచాలని నేతకానీ సమాజం బాధ్యతగా ఉందని ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఆగం ఆగమై నేతకానీ లు మోసపోవద్దని నేతకానీ నాయకులు కలాలి నర్సయ్య కోరారు.



# మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ లోకి చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** సీఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కమ్మర్ పల్లి మండల కేంద్రం,మోర్తాడ్, పల్లికొండ,భీంగల్ టౌన్ నుండి సుమారు 150 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కమ్మర్పల్లి రజక సంఘం నాయకులు, మోర్తాడ్ వ్యాయామశాల యూత్ సభ్యులు,పల్లికొండకు చెందిన హవా యూత్ సభ్యులు,లింగా పూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పలువురితో పాటు భీమ్గల్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ జుబేర్,కాంగ్రెస్ యువకులు సల్మాన్,అజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి మండల తాజ్పూర్ గ్రామంలో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ గ్రామంలో కారు గుర్తుకు ఓటేయలని గ్రామ ప్రజల ను కోరడం జరిగింది ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని ప్రజల ఆకాంక్ష ఈ యొక్క కార్యక్రమంలో యువజన విభాగవ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ బొమ్మవారపు సురేష్ ,బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు. మురళి. ధనంజగౌడ్. ప్రవీణ్ కుమార్ గౌడ్. మహేష్. గణేష్. శివ. బీరప్ప. గంజి సందీప్ కుమార్ సోమన్న నాగేష్ పండుగ సారిక కిరణ్ రాంపల్లి మమతా అరుణ్ వరిగంటి శ్రీనివాస్ గౌడ్ తాజ్పూర్ బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజ్ నాయకులు వరిగంటి రమేష్ గుల్లని రాజు ఎస్ కే యాకూబ్ రాంపల్లి మల్లేష్ ర్యాకల నరసింహ ఎస్.కె హైమద్ గ్రామ యూత్ విభాగం అధ్యక్షులు వరిగంటి సుధీర్ వరిగంటి కృష్ణ దేవునూరి భాస్కర్ వరిగంటి హరికృష్ణ బింగి పాండు గుండె లక్ష్మీ నారాయణ బాంద్ర రమేష్ వర్గంటి ఆదర్శ్ వరిగంటి సన్నీ టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# సూర్యాపేటలో బీఆర్ఎస్ దూకుడు

- మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో మూకుమ్మడిగా బీఆర్ఎస్ లో చేరిన బీఎస్పీ, కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- అభివృద్ధి కి ఆకర్షితులై స్వచ్ఛందంగా చేరికలు
- గులాబీ కండువాలతో స్వాగతం పలికిన మంత్రి



**సూర్యాపేట విశాలభారతి:** సాధారణ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ సూర్యాపేట నియోజక వర్గంలో బీఆర్ఎస్ దూకుడు కొనసాగుతుంది. సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధితో ఇప్పటికే హ్యాట్రిక్ విజయాన్ని ఖాయం చేసుకోగా, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ ,బిజెపి ల నుండి వెల్లువలా కొనసాగుతున్న చేరికలతో బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డి భారీ మెజార్టీ దిశగా దూసుకుపోతున్నారు. తాజాగా బీఎస్పీ నై అంటూ పట్టణం లోని గాంధీనగర్ , బాషా నాయక్ తండా కు చెందిన నేతలు, కార్యకర్తలు మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. చేరిన వారిలో పురాణపు యాదగిరి, అంజయ్య, ప్రసాద్, రామకృష్ణ, చిన్నరాములు, చిన గురుస్వామి, సాయి కుమార్ తో పాటు 54మంది బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. 13 వ వార్డ్ అధ్యక్షుడు రఫీ, జానయ్య, జనార్దన్ ఆధ్వర్యం లో చేరికలు జరిగాయి. ఇక చివ్వెంల మండలం వట్టి ఖమ్మం పహాడ్ లో రౌతు నర్సింహ రావు ఆధ్వర్యం లో 58 మంది కాంగ్రెస్, బిజెపి లకు చెందిన యాదవ సోదరులు, ఇతర పార్టీల కార్యకర్తలు మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అభివృద్ధి కి మద్దతుగా పార్టీ లో చేరిన వారందరికీ గులాబీ కండువాకప్పి మంత్రి జగదీష్ రెడ్డి సాదరస్వాగతం పలికారు.



# మిత్రురాలికి ఆర్థిక సాయం

**చిట్యాల విశాలభారతి:** తోటి మిత్రురాలు ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్న తోటి మిత్రులు అండగా నిలిచారు. 199495ఎస్ఎస్ సి బ్యాచ్ మిత్ర బృందం తమ తోటి మిత్రురాలు పోకల యాసమ్మ కు కాలుకు దెబ్బ తగిలిన విషయం తెలుసుకొని తమ వంతు సహాయంగా ఇంటికి వెల్లి వైద్య ఖర్చుల కోసం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మిత్ర బృందం కోనేటి యల్లయ్య, కూరెళ్ల లింగస్వామి, దాసరి నర్సింహా, చొప్పరి శ్రీనివాస్, చాంద్ ఫాష, జెట్టి సైదులు,గంటె పాక ముత్యాలు, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విదేశాలలో యువత విద్య ఉపాధి అవకాశాల అవగాహన

**భువనగిరి విశాల భారతి:** గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్స్ డైరెక్టర్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత విద్య , స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ఇండియా మిషన్ స్కూల్ లోశుక్రవారం సెమినార్ నిర్వహించడం జరిగింది. విదేశాలలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు ఎలా పొందుకోవాలె వీసా లు పొందుకోవడానికి అనుసరించవలసిన విధానాలు అనే అంశాలమీద ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్లోబల్ ఎన్ ఆర్ ఐ ఫోరమ్ కన్వీనర్ రాయదాస్ రాయ్ మంతెన హాజరై అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలమీద మెళుకువలు అవగాహన తెలిపారు.ఈ కార్యక్రమం లో సామాజికవేత్తలు పిన్నింటి సరోజనా రెడ్డి బీనా, రాజీవ్, ఇండియా మిషన్ స్కూల్ కరెస్పాండంట్ రెవరెండ్ ఎస్ జూడ, రెవరెండ్ పిన్నింటి స్వామిదాసు జ్యూడిషరీ రిటైర్డ్ సూపరెండెంట్ మాటూరి బాలేశ్వర్, వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్, జాన్సన్, పిన్నింటి రాయన్, క్రీడాకారులు, పాఠశాల కళాశాల విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తోనే మెరుగైన పాలన

- మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి సునిత జగదీష్ రెడ్డి
- పేటలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునిత జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పిల్లలమర్రి ,12 వ వార్డులో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చిన ఒకే ఒక్క పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి గారు చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకుల హయాంలో అంతర్గత రహదారుల నిర్మాణాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే వారన్నారు. 2014లో మంత్రి జగదీశ్ రెడ్డి కి వేసిన ఓటు సూర్యాపేట పట్టణంలోని ప్రతి గల్లీను సి.సి రహదారిగా మార్చిందని అన్నారు. సూర్యాపేటలో దేశంలోనే నెంబర్ వన్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మంత్రి జగదీష్ రెడ్డి గారు నడుంబిగించారన్న సునీత జగదీష్ రెడ్డి, 30 వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి, జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



# బీజేపీలోకి వలసలు

- బీజేపీ లోకి వలసలు
- జోరుగా బిజెపిలోకి వలసలు
- బిజెపిలోకి చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు

**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధి సంకినేని వెంకటేశ్వరరావు తోనే సాధ్యమని నమ్మి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామాలు చేసి బిజెపిలో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి బీసీ సీఎం అభ్యర్థిగా ప్రకటన చేయడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రాజీనామాలు చేసి బిజెపిలో చేరడం జరుగుతుంది. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో, సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో దాసాయిగూడెం శాంతినగర్ గ్రామాలకు చెందిన విఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యత ఇస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు . బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆ పార్టీలను వీడి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. ఎన్నికల నాటికి సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఖాళీ అవుతాయని ఆయన అన్నారు. అనంతరం టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలకు బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో దాసాయిగూడెం శాంతి నగర్ గ్రామాలకు చెందిన బస్క శ్రీనివాస్ (మాజీ నీటి సంఘం డైరెక్టర్), ఇట్టమల్ల వెంకన్న (మాల మహానాడు జిల్లా నాయకులు ),వాంకుడోత్.కృష్ణ, పాడేటి లింగయ్య యాదవ్ ,బుషిగంపల లక్ష్మయ్య గౌడ్, బుషిగంపల సత్యం గౌడ్ , బుశిగంపల మధు గౌడ్, భుశి గంపల ఉపేందర్ గౌడ్, గుండెపోయిన, లింగరాజు యాదవ్, అమర గాని పెద్ద ఉపేందర్ గౌడ్ ,సిరిమల్లె శేఖర్ గౌడ్, అమర గాని ఉపేందర్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, షేక్ చాంద్ పాషా, బత్తిని జాని గౌడ్,జనీగ విజయ్ యాదవ్, పెరుమళ్ళ శ్రీను తదితరులు ఉన్నారు.




# చలికాలంలో వచ్చే సమస్యలపై అవగాహన సదస్సు

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల పట్టణం లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలోని విద్యార్థులు తమ నైపుణ్యాలతో చలికాలంలో వచ్చే సమస్యల వారి నివారణ చర్యలు ఎలా కాపాడుకోవాలో ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చలికాలంలో ధరించే వివిధ దుస్తులు వాటి యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ వివిధ వేషధారణలో అలరించారు. చలికాలంలో వచ్చే ప్రధాన సమస్యల గురించి చర్చించి నివారణ చర్యలు ఎలా తీసుకోవాలి ఎటువంటి వ్యాయామాలు చేయాలి అనే అంశంపై విద్యార్థులు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చలికాలంలో చిన్నారులకు సమస్యల పైన పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఉన్ని దుస్తులు ధరించి చలి నుండి కాపాడుకొని ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల ఏ.ఓ. పోల గోవర్ధన్. పిఈటి జి. రాము, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అమరుల ఆశయ సాధనకై పోరాడదాం

- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య
- పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి

**మునగాల విశాలభారతి:** భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జెండాను శాఖ కార్యదర్శులు డి సైదా, వి బాలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటు లక్ష్మయ్య, డి రవి మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేక మంది ప్రధాన నాయకులు చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్ శ్రీపాద శ్రీహరి మరెందరు వీరులు అమరులయ్యారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరము 1 నుండి 9 వరకు సంస్మరణ సభలను నిర్వహించుకుంటున్నాం వారి ఆశయ సాధన దిశగా దున్నే వాడికి భూమి కావాలి, పీడిత ప్రజలకు రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుది కంట వరకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలను అన్యాయానికి గురిచేసి ప్రజాధనాన్ని వృధా చేస్తూ కమిషన్లతో కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే చెందాయని ఏ ఒక్క పేద ప్రజలకు దళితులకు అసలైన అర్హులకు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరుగుతున్న ఎమ్మెల్యేలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కమల నవీన్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు సైదులు, గ్రామ కమిటీ సభ్యులు వట్టేపు కోటయ్య, ఎల్లావుల శివ, బిక్షం, వీరయ్య, కరుణాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లింది

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే అధికారం
- ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడవిశాల భారతి:** రాష్ట్రంలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు నివాసంలో చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ల ఆధ్వర్యంలో కోదాడ వైస్ ఎంపీపీ మల్లెల రాణి, బ్రహ్మయ్య, రెడ్లకుంట సర్పంచ్ సాదినేని లీల, అప్పారావు లను కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలన పూర్తిగా అవినీతిమయం అయిందని నిరంకుశ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. టిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని అన్నారు నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు, నిరుద్యోగులు ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క పేదవానికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కాగా వీరితోపాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్ జానీ, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, గారణె కోటేశ్వరరావు, అంబడికర్ర శ్రీనివాసరావు, నలజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పిడమర్తి రవిని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించాలి

**నూతనకల్ విశాల భారతి:** తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి 182 పైగా కేసులతో నెలలకొద్ది జైలు జీవితం గడిపి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవికి టీ.కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని ఓయూ జేఏసీ చైర్మన్ మిట్టగడుపుల రమేష్ డిమాండ్ చేశారు. శనివారం నూతనకల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టగడుపుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి తెలంగాణ అవతరణ తర్వాత రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి రాష్ట్రానికి ఎనలేని సేవ చేసి రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై స్పందించి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన డాక్టర్ రవికి తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినట్లయితే అత్యధిక మెజార్టీగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు 60 వేలకు పైగా ఉన్నందున అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెంటనే పిడమర్తి రవిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని తుంగతుర్తి ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఆలస్యం అయినా కొద్ది ఇక్కడి ప్రజలు నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వెంటనే ఎమ్మెల్యే అభ్యర్థిగా పిడమర్తిరవిని ప్రకటించినట్లయితే ఇక్కడ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలు కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా వర్గ వర్ణ ప్రాంత విభేదాలు లేకుండా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరికంటి నవీన్ ,మిట్ట గడుపుల నరేష్ మాదిగ,పేరాల ప్రవీణ్ తడకమళ్ళ వెంకన్న, చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరణ

**మోతె విశాల భారతి:** ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు పిడమర్తి సైదులు అధ్యక్షతన మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ జాతి అనేక అంశాలపై పోరాటం చేసి ఎస్సీల ఏబిసిడిల వర్గీకరణ ద్వారానే మాదిగలకు విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కాబట్టి ఈ మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి రాము, మాదిగ ఎంప్లాయిస్ ఫోరం మునగాల మండల అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామ పెద్దలు బుర్ర నరసయ్య, ఉప్పుల జానయ్య,, నవీలే మల్లయ్య, ఎంఎస్ఎఫ్ నాయకులు ఈరి లోకేష్,ఈరీ మధు, ఉప్పుల ఉప్పయ్య, బొల్లికొండ వెంకన్న, కాంపాటి నరేష్, ఉప్పల తదితరులు పాల్గొన్నారు.



# తెల్లం గెలుపు ఖాయం

- ప్రచారం నిర్వహిస్తున్న లాయర్ పడిసిరి శ్రీనివాసరావు.

**భద్రాచలంవిశాల భారతి:** భద్రాచలం వివిధ కాలనీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న ప్రముఖ లాయర్ పడిసిరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపు కోసం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నామని మహిళల్లో మంచి స్పందన కనిపిస్తుందని ఆయన తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు జనరంజకంగా ఉన్నాయని మహిళలు చెబుతున్నారని ఆయన అన్నారు. భద్రాచలం నివాసి ఆదివాసి బిడ్డ ప్రముఖ డాక్టర్ సేవా గుణం ఉన్న వ్యక్తిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని వ్యక్తపరుస్తున్నారని ఆయన అన్నారు ఈసారి ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు గెలుపు ఖాయమని ఆయన తెలిపారు ప్రజలు కారు గుర్తుకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అసెంబ్లీకి తెల్లం వెంకట్రావు వెళ్ళటం ఖాయమని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం - మాజీ ఎమ్మెల్యే వేముల

- కాంగ్రెస్ పార్టీకి జననీరాజనం
- వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే
- చిట్యాల ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల విశాలభారతి:** సంక్షేమ పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్యాల పట్టణంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సంక్షేమ పథకాల అమలు ప్రతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు జననీరాజనాలు పడుతున్నారని అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి ప్రతి పేదవాడికి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్నటువంటి ఆదరణ చూసి తట్టుకోలేక ఏం మాట్లాడు తున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.కచ్చితంగా నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, బచ్చుపల్లి గంగాధర్,కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, పెరేపల్లి సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్, నాయకులు ఎద్దులపురి కృష్ణ,ఏర్పుల పరమేష్,శేపూరి యాదయ్య, జంపాల వెంకన్న,బట్టు ఐలేష్పోకల యేసురత్నం ,ఇబ్రహీం, అద్దెల లింగారెడ్డి, కొసనం అశోక్,జిట్టా చిన్న,స్వామి,జిట్టా భిక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిపిఐ నాయకులు

**తొర్రూర్ రూరల్ విశాల భారతి:** తొర్రూరు మండల పరిధిలోని అమ్మపురం గ్రామానికి చెందిన సిపిఐ మాజీ పాలకుర్తి నియోజకవర్గం కార్యదర్శి ముద్దం మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అమ్మపురం 12వ వార్డు సభ్యుడు కోటగిరి సంతోష్ గౌడ్, మూడవ వార్డు సభ్యుడు గూడెల్లి సైదులు,దాసరి పులిందర్ రెడ్డి,బానోతు నరసింహ,జనగం బిక్షపతి తదితరులు చేరిన వారిలో ఉన్నారు.అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ హామీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ఝాన్సీ యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, అమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు జూలూరి జగన్, ,సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, ఏనుగంటి సత్యనారాయణ , గూడెల్లి సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం హెచ్చరిక

- సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాలుపడితే సహించేది లేదు
- జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు

**భువనగిరి విశాల భారతి:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సుమంగళీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 17 మండలాల , ఆరు మున్సిపాలిటీల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 838/2019 ఏర్పాటుచేసిన దానికి అఖిలభారత పద్మశాలి సంఘం తెలంగాణ పద్మశాలి సంఘం మద్దతు తెలుపుతూ నాకు నియామక పత్రం అందజేయడం జరిగింది. ప్రస్తుత పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న బింగి బిక్షపతి తండ్రి నరసయ్య గ్రామం చందుపట్ల మండలం భువనగిరి జిల్లా యాదాద్రి భువనగిరి వాస్తవ్యులు. సంఘం యొక్క వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు జిల్లా కమిటీ దృష్టికి రావడం జరిగింది. గత పది రోజుల క్రితం దీనికి బిక్షపతి అనే వ్యక్తి స్థానికేతరుడు అట్టి పట్టణ పద్మశాలి సంఘానికి అనర్హుడని తేల్చుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుమారు 250 మంది వ్యక్తుల సంతకాలు సేకరించడం జరిగింది. ఇట్టి బిక్షపతి పట్టణ పద్మశాలి సంఘం నుండి వైదొలగాలని జిల్లా సంఘం అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సామల విజయలక్ష్మి , జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు , జిల్లా మహిళా అధ్యక్షురాలు గజం పుష్పలత , సహాయ కార్యదర్శి రేగోటి ఉషారాణి , ప్రధాన కార్యదర్శులు చింతకింది శ్రీధర్ , బొద్దుల నగేష్ , కోశాధికారి శ్రీరాం సత్తయ్య , పోచం సోమయ్య , పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశం , ఉపాధ్యక్షులు గుర్రం శ్రీను , ప్రధాన కార్యదర్శి చిందం కృష్ణ , 17 మండలాల అధ్యక్ష కార్యదర్శులతోపాటు ఆరు మున్సిపాలిటీల అధ్యక్ష కార్యదర్శులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ప్రజలు ఆశీర్వదించడం ఖాయం

- తడకమళ్ళ రవికుమార్



**తుంగతుర్తి విశాల భారతి:** తుంగతుర్తి నియోజకవర్గంలోని మూడోసారి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతము విద్యా, వైద్యం, రవాణా, వ్యవసాయం మొదలగు అన్ని రంగాలలో వెనుకబడమే కాకుండా కక్షలతో కార్పన్యాలతో ఈ ప్రాంతం రక్తపుటేరులను పరించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ, టీడీపీ పార్టీ, కమ్యూనిస్టు* పార్టీలేదని అన్నారు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గానికి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యే అయిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గంలో రవాణా పరంగా నకిరేకల్ నుండి తానంచెర్ల నేషనల్ హైవే కావచ్చు, మానాయికుంట బ్రిడ్జి కావచ్చు, రావులపల్లి బ్రిడ్జి కావచ్చు, వంగమర్తి బ్రిడ్జి కావచ్చు వైద్య రంగంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి కావచ్చు ప్రతి గ్రామంలో పల్లె దావకానలు కావచ్చు విద్యా పరంగా బీసీ గురుకులాలు, మైనార్టీ గురుకులాలు, ఎస్సీ గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మన బడి కార్యక్రమంలో డెవలప్మెంట్ కావచ్చు, మరియు బీడు బడ్డ భూములతో కరువు ప్రాంతంగా ఉన్న తుంగతుర్తికి కాలేశ్వరం జలాలు తీసుకువచ్చి రెండు గంటలకు సాగునీళ్లు అందించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత గాదరి కిషోర్ కి దక్కింది అన్నారు. ఇలా అనేక రంగాలలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి యువ నాయకుడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కి తుంగతుర్తి ప్రాంత ప్రజలు మరొక మారు ఓట వేసి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తుంగతుర్తిని అభివృద్ధి చేసింది నిజం ప్రజలు ఆశీర్వదించడం ఖాయం అని అన్నారు.



## ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని

**దేవరుప్పుల విశాల భారతి:** మండలం, సింగరాజుపల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో దూకుడు పెంచిన పాలకుర్తి నియోజక వర్గ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి. బోనాలతో,కోలాటలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు.ఇంటింటి ప్రచారం చేపట్టిన యశస్విని ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా లేని అభివృద్ధిని నేను గెలిస్తే ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తానని మన కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాక్చరి లో ఏర్పరిచిన 6 పథకాలు నెరవేరుస్తామని ఎన్నో ఏండ్లు ఎదురుచూస్తున్న మన సింగరాజు పల్లి గ్రామాన్ని హస్తం గుర్తు నేను ఎమ్మెల్యేగా రాగానే వెంటనే సింగరాజుపల్లి గ్రామాన్ని మండలంగా మారుస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. తప్పకుండా మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణను అభివృద్ధి పరుచుకుందామని అన్నారు. ఆమె వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,నాయకులు నెమరుగొమ్ముల వెంగల్ రావు,ఓయు జెఏసి నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి, కొండ పెద్దమల్లారెడ్డి, నల్ల యాదగిరి, కత్తుల సంపత్ రెడ్డి, అటికం ఎల్లయ్య, నరసయ్య,ఆయా గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ ప్రాంతం నాకు కొట్టిన పిండి.

- అభివృద్ధి చేసి చూపిస్తా
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కుంజా ధర్మారావు

**భద్రాచలం విశాల భారతి:** పథకాల పేరుతో మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ అని ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య చేసిందేమీ లేదని ఈ నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికి వీరయ్య అంటే తెలవని వాళ్ళు ఉన్నారని డివిజన్ స్థాయి బిజెపి సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కుంజ ధర్మారావు అన్నారు. ఈ ప్రాంతం తోటి నాకు అభినవ సంబంధం ఉందని ప్రతి గల్లీ నాకు తెలుసు అని అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తిగా ఈ ప్రజలకు నేను సుపరిచితుండని గతంలోని మా మంచితనానికి మేము చేసిన మేలుకి ఈ ప్రాంత ప్రజలు దివంగత నేత కుంజా సత్యవతి నీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించామని బిజెపి పార్టీలో ఆమె గొప్ప నాయకురాలిగా ఎదిగారని ఆమె ఆశయాల కనుగుణంగా నేడు బిజెపి పై కమిటీల మేరకు కట్టుబడి ప్రజలకు సేవ చేస్తానని ధర్మ అన్నారు. 1000 కోట్లు ఇస్తానన్న కెసిఆర్ భద్రాచలానికి ఒక్క ఐదు పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. వరదల కాలంలో భద్రాచలం వివిధ కాలనీల ప్రజలు పునరావస కేంద్రాలకు వచ్చి అనేక ఇబ్బందులు పడ్డారని అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదాం వీరయ్య కానీ అధికారంలో ఉన్న టిఆర్ఎస్ గాని ప్రజలను ఆదుకోవడంలో విఫలం అయ్యారని ఆయన అన్నారు కమ్యూనిస్టులు కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దాంట్లో నిరాశ పరిచారని ఆయన తెలిపారు భద్రాచలం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు . దళితులకు మూడెకరాల భూమి నీటి మీద రాత అయిందని డబల్ బెడ్ రూమ్ ఇల్లు పథకం అబాస్ పాలయిందని ఆయన గుర్తు చేశారు ఈసారి ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే నిర్దిష్టమైన రాజకీయ అవగాహన కలిగి ఈ ప్రాంతం పైన ఉన్న సమస్యల పట్ల ఒక సమగ్రమైన నిర్దిష్టమైన నిర్ణయాత్మకంగా చేసేటువంటి సత్తా దమ్ము ధైర్యం నాకే ఉందని ఈ ప్రాంతాన్ని ఈ ప్రాంత ప్రజలను కాపాడుకునే దాంట్లో ఎనలేని కృషి చేస్తానని ఆయన ప్రజలకు మాట ఇచ్చారు మాట ఇస్తే మాట తప్పని శాశ్వత పరిష్కారం చేసేంతవరకు నిద్రపోనని ఆయన భావిద్వేగంతో మాట్లాడారు ప్రజలు ఆలోచించి కమలం గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి మీ బిడ్డగా అసెంబ్లీకి పంపి ఈ ప్రాంత సమస్యలను అసెంబ్లీలో కొట్లాడే విధంగా మీ దీవెనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డివిజన్ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

**మణుగూరువిశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తొలి నామినేషన్ దాఖలు చేశారు.మణుగూరు లోని తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ప్రజలు గమనించి సహకరించాలని పోలీసులు తెలిపారు.ఈ నెల 30 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 3 నుండి నామినేషన్ ప్రక్రియ మొదలైంది. కానీ నిన్న ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు శనివారం తొలి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్టం లో కాంగ్రెస్ పార్టీ గెలవనుంది పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల వరకు ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన 6 పథకాలు గురుంచి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నియోజకవర్గం లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పారీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## కోదాడలో గెలుపు కాంగ్రెస్ దే

**నడిగూడెం విశాలభారతి:** కోదాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేపూరి తిరపతమ్మ సుధీర్ లు అన్నారు నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసే ఆరు గ్యారెంటీ లపై కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చే హామీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజల కోరుకుంటున్నారన్నారు. ప్రచారానికి ముందు గ్రామంలోని రామాలయం, చర్చి, ముత్యాలమ్మ తల్లి, మజీద్, ఆంజనేయస్వామి దేవాలయాల్లో కోదాడలో పద్మావతి, హుజూర్నగర్ లో ఉత్తంకుమార్ రెడ్డి ల గెలుపు కొరకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఎంపీటీసీ గుండు శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, బాణాల నాగరాజు కాసాని వెంకన్న, గుజ్జా ఆంజనేయులు, ఎలక రామిరెడ్డి, పందిరి శేఖర్ రెడ్డి, గుండు లింగరాజు, గుండు విజయ రామారావు నాగవరపు రాము, కాసాని శివకృష్ణ, కత్తి విజయ్ దున్న లింగయ్య, దున్న రాజు ఎలుగూరి నాగరాజు,కాసాని పుల్లయ్య, మన్నెం ప్రతాపరెడ్డి, షేక్ రియాజ్, గుండు పాపయ్య, గుంజా మురళి, దున్నా దినేష్, గుంజ వెంకన్న, రాము, వేపూరి గవాస్కర్, నరేష్ ,సామేలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న కాంగ్రెస్ జోష్

**తొర్రూర్ విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా అనుమాండ్ల యశస్వి రెడ్డిని ప్రకటించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం మొదలు కావడంతో ఆ పార్టీకి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారితో కాంగ్రెస్ పార్టీలో చేరికలపర్వం మొదలైందని విశ్లేషకులు అంటున్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన ఏ ఇంటిని పలకరించిన కాంగ్రెస్ ను గెలిపించడానికి తమ మద్దతును తెలుపుతున్నారు. సేవ దృక్పథం గల వ్యక్తి రాజకీయాలలోకి రావడంతో రాజకీయాలలోకి రాకముందు చేసిన సేవకంటే అధికారంలోకి వస్తే ఇంకెంత సేవ చేస్తుందోనని ప్రజలు ఆదరించి ఆశీర్వదించి యశస్వి రెడ్డిని గెలిపించేందుకు విశ్వసిస్తున్నారని విబి న్యూస్ సర్వేలో వెల్లడి కావడంతో యశస్విని రెడ్డి గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులైతొర్రూర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిముద్దసాని సురేష్, పాలకుర్తి నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షులు సాయి ముఖేష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బసనబోయిన మురళి, ఎస్సీ సెల్ కార్యదర్శి అల్లం జంపాలు, , కిష్టాపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ,అలాగే రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## అభిమానాన్ని చాటుకున్న మడిపల్లి వాసులు

**తొర్రూర్ విశాల భారతి:** తొర్రూరు మండల పరిధిలో మడిపల్లి గ్రామానికి చెందినమాజీ సర్పంచ్ గడిల సాయిలు మాధవి దంపతులు పాలకుర్తి నియోజకవర్గ బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల విరాళాన్ని వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి నిరుద్యోగ యువతకు శిక్షణ శిబిరాలు నిర్వహించి స్టడీ మెటీరియల్ అందించి బంగారు భవిష్యత్తును చేకూర్చిన ఘనత ఎర్రబెల్లికే దక్కిందన్నారు. అంతేకాకుండా వారి గెలుపు కోసం తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి,.గాంధీ నాయక్, మాజీ జెడ్పిటిసి జాటోత్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోండ

**మహబూబాబాద్విశాల భారతి:** గత రెండు రోజులుగా జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాలోని PWD మరియు 80 సంవత్సరాలకు పై బడిన వయో వృద్ధులు 12డి ఫారము ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నేడు మరిపెడ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించగా ఆర్.డి.ఓ నరసింహరావు ముఖ్య అతిధిగా పాల్గొని PWD మరియు 80 సంవత్సరాలకు పై బడిన వయో వృద్ధులు 12డి ఫారము ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలన్న దానిపై సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డి.డబ్ల్యుఓ ఆర్. వరలక్ష్మి ఆధ్వర్యంలో PWD మరియు వయోవృద్ధులకు 12.డి ఫారముతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నోడల్ అధికారి/ తహశీల్దార్ మహబూబ్ అలీ, ఎమ్మార్వో సైదులు, సి.డి.పి.ఓ శిరీష, ఏ. సి.డి.పి.ఓ ఎస్.రాజ్యలక్ష్మి, మరిపెడ మండల సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సి.హెచ్ కొమురయ్య, దివ్యంగుల మండల అధ్యక్షులు బానోత్ శివ, దివ్యాంగుల సేవా సంఘం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


# కార్మిక పక్షపాతి కేసీఆర్

- బీఆర్ఎస్ హయాం లో కార్మికులు, కర్షకుల జీవితాల్లో నూతన వెలుగులు
- నిరంతర విద్యుత్ పుష్కలమైన నీటితో పరిశ్రమలకు స్వర్గ ధామంగా తెలంగాణ
- కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది ఒక తెలంగాణ రాష్ట్రమే



సూర్యాపేట విశాలభారతి : రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్న దని, సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు ,చేతివృత్తుల వారి జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , సూర్యాపేట భీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేటలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో నియోజ కవర్గ స్థాయి బీఆర్టీయూతో పాటు దాని అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మంత్రి జగదీష్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు తరలివచ్చి ముచ్చ టగా మూడోసారి సూర్యాపేట గడ్డ పైన గులాబీ జెండా ఎగరేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేశామన్నారు. అతి తక్కువ కాలంలో అని రంగాల్లో అభివృద్ధి సాధించడం తో పాటు కార్మికు లను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచుతున్నామన్నారు . 2014కు ముందు కార్మికులు పనిచేసేందుకు కూడా పనిదొరికే ది కాదని, ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పంటలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెంది కార్మికులకు ఉపాధి దొరుకుతున్నదన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనకకు పోయి కరువు విలయతాండవం చేస్తున్నదన్నారు. కార్మికు లు, కర్షకులు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌కు ఓటు వేసి సూ ర్యాపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీని ఇవ్వాలని కోరారు. నిరంతర విద్యుత్, పుష్కలమైన నీరు లభిస్తున్న తెలంగాణ పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామం గా నిలి చిందన్నారు. దీంతో పెద్దపెద్ద వ్యాపార సమస్యల సైతం తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయ న్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జిల్లా కేంద్రంగా మారిన సూర్యాపేట జిల్లాలో మెడికల్ కళాశాల , ఇతర జిల్లా కార్యాలయాలు ఏర్పడడం కారణంగా, పాలన చేరువై ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతున్నాయి అన్నారు. ఐటీ హబ్ తో పాటు ఎన్నో అతిపెద్ద వ్యాపార సంస్థలు మాల్స్ మల్టీప్లెక్స్ ఇలా అన్ని రకాల వ్యాపార సంస్థలు ప్రశాంత వాతావరణంలో తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించుకుంటు న్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట ను పారిశ్రామిక హబ్ గా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని అన్నారు. తద్వారా పదివేల మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే సంకల్పంగా ముందుకు వె ళ్తానన్నారు. గతంలో సూర్యాపేటలో వ్యాపారాలు చేసుకోవాలంటే ఇటువంటి పరిస్థితులు ఉండేవో ఒక్క సారి ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా కార్మికులు ఇచ్చిన మద్దతు తన మీద బాధ్యత పెంచిదన్న మంత్రి, తనపై కార్మిక సోదరులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగ యాదవ్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు గౌడ్, కార్మిక సంఘం నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర కా ర్యదర్శి వై వెంకటేశ్వర్లు, చిలువేరు ప్రభాకర్, వెంపటి గురూజీ, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్ శివశంకర్, శివరాం తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎల్లవేళలా పనిచే స్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారి కారుగుర్తుకు ఓటు వేసి సూర్యాపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరవేయడంలో కార్మికలోకం భాగస్వాము లు కావాలని బీఆర్టీయూ రాష్ట్ర ఆధ్యక్షుడు రాంబాబు పిలుపునిచ్చారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా కా ర్మికులకు లబ్ధి చేకూర్చడంతో పాటు కార్మిక చట్టాల అమలుకు కృషి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నా రు. కార్మికులంటే ఒక్కతాటిపై, ఒక్కమాటపై ఉండే వారన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఐక్యతను చా టాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ, వారి ఆత్మ గౌరవం నింపేందుకు సంక్షేమ భవనాలను కేటాయించిన జగదీష్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.



## ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని

**దేవరుప్పుల విశాల భారతి:** మండలం, సింగరాజు పల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండ టంతో దూకుడు పెంచిన పాలకుర్తి నియోజక వర్గ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి. బోనాలతో,కోలాట లతో మహిళలు ఘన స్వాగతం పలికారు.మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు.ఇంటింటి ప్రచారం చేపట్టిన యశస్విని ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా లేని అభివృద్ధిని నేను గెలిస్తే ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తానని మన కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాక్చరి లో ఏర్పరిచిన 6 పథకాలు నెరవేరుస్తా మని ఎన్నో ఏండ్లు ఎదురుచూస్తున్న మన సింగరాజు పల్లి గ్రామాన్ని హస్తం గుర్తు నేను ఎమ్మెల్యేగా రాగానే వెంటనే సింగరాజుపల్లి గ్రామాన్ని మండలంగా మారు స్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. తప్పకుండా మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలం గాణను అభివృద్ధి పరుచుకుందామని అన్నారు. ఆమె వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,నాయకులు నెమరుగొమ్ముల వెంగల్ రావు,ఓయు జెఏసి నాయకుడు ఇప్ప పృధ్వీ రెడ్డి, కొండ పెద్దమల్లారెడ్డి, నల్ల యాదగిరి, కత్తుల సంపత్ రెడ్డి, అటికం ఎల్లయ్య, నరసయ్య,ఆయా గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## సి విజిల్ ద్వారా 187 ఫిర్యాదులు పరిష్కారం

- నోడల్ అధికారులు పూర్తి నివేధికలతో సిద్ధంగా ఉండాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేటవిశాలభారతి:** నోడల్ అధికారులు పూర్తి నివేధికాలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో నోడల్ అధి కారులకు కేటాయించిన విదులపై అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.వి జిల్ ద్వారా అందిన 187 ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలో అన్ని పరిష్కరించామని అన్నారు. ఎన్. జి.ఆర్.ఎస్ యాప్ ద్వారా 167 ఫిర్యాదులు రాగా 163 పరిష్కరించామని అలాగే 4 ఫిర్యాదులు పరిశీ లనలో ఉన్నాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు పై తగు చర్యలు తీ సుకోవాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులకు పోలింగ్ రోజున ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రా మాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ట్రై సైకిళ్ళు తో పాటు ఆటోలను అందుబాటులో ఉంచాలని అలాగే సర్వీస్ అందించేందుకు వాలంటిరీలను ఉంచాలని ఆదే శించారు. జిల్లాలో ఎం.సి.సి. ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత కమిటీకి సూచించారు. ఎన్ని కల నిర్వహణపై త్వరలో ఓ. పి. ఓ లకు శిక్షణ ఇవ్వా లని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు, విద్యుత్ అలాగే బారికెట్ల ఏర్పాటు పై ఆర్. అండ్ బి ఈ. ఈ యాకుబ్ కు దిశా నిర్దేశ్యం చేశారు. నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల నియమావలికి లోబడి తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా ని ర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, సి.పి.ఓ వెంక టేశ్వర్లు, డి.ఈ. ఓ అశోక్, ఆడిట్ అధికారి సంతోష్, డిటి డబ్ల్యూఓ శంకర్, డి.యస్.ఓ మోహన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, డి డబ్ల్యూఓ జ్యోతి పద్మ, డి.యం. రాంపతి, ఎఫ్.డి.ఓ రూపెందర్ సింగ్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ప్రలోబాల నివారణకు కృషి

- జిల్లా వ్యాప్తంగా నగదు సహా ఇతర విలువైన ఆభరణాలు, మద్యం మొత్తం రూ.5.40 కోట్లు విలువ సీజ్
- ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 3.14 కోట్ల విలువ మద్యం సీజ్
- జిల్లా ఎస్పీ, రాహుల్ హెగ్డే



**సూర్యాపేట విశాలభారతి:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంభందించి అన్ని నియోజకవర్గాల పరిధిలో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరి గినదని, ప్రతి నియోజక వర్గానికి పోలీస్ నోడల్ అధి కారులను ఏర్పాటు చేసి అన్ని శాఖల సంన్వయంతో ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నామని ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ నిర్వహి స్తూ, 7 అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద, 7 అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ల వద్ద విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నామ ని వెల్లడించారు. తనిఖీల్లో పెద్ద మొత్తం లో నగదు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు దుస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గంజాయి, మద్యం సీజ్ చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా జరగకుండా, ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టంగా పని చేస్తున్నాం అన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని,డిజిటల్ లా వాదేవీలపై మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది అని తెలిపినారు. ధృవ పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు, విలువైన వస్తువులు రవాణా చేస్తే సీజ్ చేస్తున్నాం అని తెలిపినారు. డబ్బు 2 కోట్ల 63 లక్షల 56 వేల రూపాయలు. మద్యం 13 లక్షల 72 వేల రూ .విలువగల 2975 లీటర్లు. 536 కేజీ ల నల్లబెల్లం, 200 లీ. నాటుసారా, 74 కేజీ ల పట్టిక ఆభరణాలు 1 కోటి 29 లక్షల 11 లక్షల విలువ గల 283 gr బంగారం, 145 కేజీ ల వెండి. గంజాయి 38 లక్ష విలువ 148కేజీ ల గంజాయి. ఇతరములు 96 లక్షల 75 విలువ వస్త్రాలు మరియు విలువ ఎలక్ట్రా నిక్స్ వస్తువులు.ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుండి శనివారం వరకు జిల్లా వ్యాప్తం గా చెక్ పోస్ట్ ల వద్ద, ఆకస్మిక తనిఖీల ద్వారా జిల్లా పోలీసు శాఖ సీజ్ చేసిన వాటిమొత్తం విలువ 5 కోట్ల 40 లక్షల 22 విలువ ఉంటుందని తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 3 కోట్ల విలువగల 42800 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు.గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన చరిత్ర ఉన్న వారు, జిల్లా ఉన్న రౌడీ, సస్పెక్ట్ షీట్స్, వివదాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని గుర్తించి ముందస్తుగా ఇప్పడి వరకు 881 కేసుల్లో 1635 మంది వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగినది అని ఎస్పీ తెలిపినారు.

## టీపిసిసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కేఎల్ఎన్ ప్రసాద్

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- కేఎల్ఎన్ ప్రసాద్*?

**కోదాడ విశాల భారతి:** టిపిసిసి క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కోదాడకు చెందిన తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం అయ్యారు. శనివారం రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర చైర్మన్ మధుయాష్కి గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడలో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భం గా కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకా నికి సహకరించిన ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి, మధు యాష్కి గౌడ్ లకు కృతజ్ఞ తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహ ర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, టీపిసిసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు మైనార్టీ నాయకులు షేక్. బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నామినేషన్ల స్వీకరణ

- ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.



సూర్యాపేటవిశాలభారతి: నామినేషన్ల స్వీకరణ రెండవ రోజైన శనివారం నాడు (04 ) నామినేషన్లు స్వీకరించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. 90కోదాడ నియోజక వర్గంలో ఇండిపెండెంట్ గా తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటి రెడ్డి ఇండిపెండెంటుగా నామినేషన్లు వేశారని, 91సూర్యాపేట నియోజక వర్గంలో పోతుల యాదగిరి ఇండిపెండెంట్ గా నామినేషన్ అలాగే 96తుంగతుర్తి నియోజక వర్గంలో దేవర జానయ్య రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (athawale) నామినేషన్ వేశారని మొత్తం నాలుగు నామినేషన్లు స్వీకరించామని తెలిపారు. 89హుజూర్ నగర్ నియోజక వర్గం లో నామినేషన్లు దాఖలు కాలేదని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నామినేషన్ సమర్పించే సమయంలో ఎన్ని కల నిబంధనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు.



## భీమ నాయక్ పై ఆరోపణల ఆవాస్తవం

- ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు వాంకుడోతు మంగిలాల్ నాయక్.
- భీమా నాయక్ కుటుంబ విషయాలు పై మాట్లాడే అర్హత లేదు
- కుటుంబం మొత్తం త్యాగాల కుటుంబం

**మహబూబాబాద్ విశాల భారతి:** భీమా నాయక్ జాతి కోసం త్యాగం చేస్తున్న వ్యక్తి అలాంటిది భీమా నాయక్ పేరు చెప్పుకొని హైద్రాబాద్ లో కేటీఆర్ మరియు హరీష్ రావు ను కలిసింది వాస్తవం కాదా? గత రెండు రోజుల క్రితం ఎల్ హెచ్ పి ఎస్ పేరు చెప్పు కొని కొంతమంది వెలుగులో లేని వ్యక్తులు, ఓ మాజీ ఎంపీ తో కలిసి హైదరాబాదులోని కేటీఆర్ హరీష్ రావు గారిని కలిసి జాతి పేరు చెప్పుకొని బేరమాడిన విషయం రాష్ట్ర ప్రజలకు అందరూ తెలుసనీ లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వాంకుడోతు మంగిలాల్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ లో ఎల్ హెచ్ పి ఎస్ చేసిన పోరాటాల ఫలితంగా, కెసిఆర్ రెండు మూడు సభల్లో ఎల్ హెచ్ పి ఎస్ పేరు ప్రస్తావిం చడం కేవలం భీమా నాయకే కారణమని కొంతమంది గిట్టని వారు దుష్ప్రచారం చేశారు. ఇదే అదునుగా భావించి కొంత మంది ఎలక్షన్ లో ఎలాగైనా సంపా దించుకోవాలని జాతిని తాకట్టు పెట్టిన ద్రోహులు ఎవరో తేల్చాలి. చందూలాల్ అనే వ్యక్తి ఇప్పటికీ హాస్టల్ లో వార్డెన్ ల దగ్గర బ్లాక్ మెయిల్ చేస్తూ, ఏ వి ద్యార్థి సంఘంలో పనిచేయడం లేదు అలాంటిది నేను మాజీ దళం లో పని చేశాను అని చెప్పుకుంటూ బతికే నువ్వు ఎల్ హెచ్ పి ఎస్ ను విమర్శించే హక్కు లేదని మంగిలాల్ నాయక్ అన్నారు.

కేటీఆర్ హరీష్ రావు దగ్గర వెళ్లి మేమే ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు అంటూ రాష్ట్రమంతటా 120 కోట్లకు బేరం ఆడింది భీమ నాయకా మీరా తేల్చాలి. తేల్చకపో తే మా దగ్గర రికార్డింగ్లు ఉన్నాయి మేము తెలుస్తాం. జాతి కోసం పోరాడుతున్న భీమా నాయక్ అకారణం గా పిచ్చి రాతలు రాసిన చెందులాల్ క్షమాపణ చెప్పక పోతే లంబాడి జాతి తరపున భారీ మూల్యం చెల్లించు కుంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో గార్ల మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్, శ్రవణ్ నాయక్, రమేష్ నాయక్, సంతోష్ నాయక్, వీరన్న నాయక్ , విక్రమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి భారీ చేరికలు

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలం నిదాన్ పల్లి గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహరెడ్డి తో పాటు కొండ బుచ్చిబాబు, భీమనబోయిన చంద్రయ్య, నాగపాక లక్ష్మణ్ , వార్డు సభ్యులు కొండ మల్లేష్, కడారి మల్లేష్, భాశమల్ల బాలరాజు, నారపాక ఆశోక్, మల్లయ్య, బొడిగె రంగయ్య, పబ్బతి అంజ నేయులు, మధుసూదన్ రెడ్డి, సూధాకర్ రెడ్డి, శేఖర్, ఆశోక్ రెడ్డి 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ..ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాదులు జినుకర ప్రభాకర్, పున్న రమేష్, మాజీ మండల అధ్యక్షుడు గంగుల వెంకట రాజా రెడ్డి, ఎండి జమీరుద్దీన్, అక్రమ్, జెల్లా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్టుషాపులపై ఎక్సైజ్ నిఘా

**విశాలభారతి,అమనగల్లు:** గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుం టామని అమనగల్లు ఎక్సైజ్ సిఐ బధ్యనాథ్ చౌహన్ చెప్పారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలే కరులతో మాట్లాడారు. అమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి ఎక్సైజ్ పరిధి గ్రామాలలో ఎవరైనా మద్యం బెల్టు షాపులు కొనసాగిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మద్యం బెల్టు షాపులపై పెద్ద ఎత్తున నిఘా పెట్టడం జరిగిందని చెప్పారు. గ్రామా లలో ఎవరు కూడా దొంగ చాటుగా మద్యం అమ్మవ ద్దని ఆయన తెలిపారు.ప్రజలు నకిలీమద్యంబారిన పడకుండ ప్రభుత్వంపకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణరాష్ట్రానికి చెందిన మధ్యాన్ని గుర్తించడానికి " వేరిట్యాప్ " ను వినియోగదారులం తా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా నిల్వవుంచిన మధ్యంతో పాటు ప్రభు త్వానికి సుంకం చెల్లించని మధ్యాన్ని గుర్తిస్తే వెంటనే 1800425 2523 టోల్ ఫ్రీ నంబర్కు గాని,ఆమన గల్లు ఎక్సైజ్సర్కిల్ కార్యాలయం 8712658742కు లేదా9000571671 నంబర్కు గాని తెలిపితే తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సి.ఐవెల్లడించారు. ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు ప్రజలంతా పోలీసు, ఎక్సైజ్ శాఖలకుసహకరించాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.



## ఆర్టీసీ స్విపర్స్ వేతనాలు చెల్లించాలి

**సూర్యాపేట విశాలభారతి:** ఆర్టీసీ లో బస్ స్టేషన్ ను పరిశుభ్రత గా ఉంచటంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించే విద్దంగా తగు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు సమస్యలపై వినతి పత్రా న్ని డిపో మేనేజర్ కార్యాలయంలో అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త బస్ స్టేషన్,హై టెక్ బస్ స్టేషన్ లలో పని చేస్తూన్న వీరికి సకాలంలో వేతనాలు చెల్లించటం లేదన్నారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ కనీస వేతన చట్టాని సవరిం చని కార్మికులు ఉద్యోగులు ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగ దసరా పండుగ కూడా వేతనాలు చెల్లిం చని కారణంగా తెలంగాణ కార్మికులు పండుగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి వేతన బకాయిలు,ప్రతి నెల వేతనాలు కార్మికులకు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జే.నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపింది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం

- జైపాల్ యాదవ్
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం
- బిఆర్ఎస్ కు మద్దత్తు ప్రకటించిన నియోజకవర్గ దివ్యాంగులు



**విశాలభారతి,అమనగల్లు**: సమాజంలో వికలాంగులు కూడా మనలో ఒకరిని ఎవర్ని చిన్న చూపు చూడొదన్నే ఉద్దేశంతో,వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం అమనగల్లు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్లో అమనగల్లు మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతు దివ్యాంగుల ఆత్మబంధువు కేసీఆర్ అన్నారు, ఒక్క పెన్షన్లు పెంచడమే కాకుండా దివ్యంగుల గురించి ఆలోచించి అనేక సంక్షేమ పథకాలు,సహాయ ఉపకరణాలు ఉచితంగా అందిస్తున్నా ఏకైక సీఎం మన కేసీఆర్ అన్నారు,పెన్షన్లు వివిధ దఫాలుగా పెంచినటువంటి ఘనత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు,దివ్యాంగులకు మొదట రూ. 500 ఉన్న పెన్షన్లు ఏకంగా రూ.4016 పెంచిన ఘనత కేసీఆర్ దే అన్నారు, రాబోయే ప్రభుత్వంలో రూ. 6000 పెంచేందుకు కేసీఆర్ హామీ ఇచ్చారని,అనేక సంక్షేమ పథకాలు ఆర్థిక ప్రోత్సాహకాలతో వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపింది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అన్నారు, బీఆర్ఎస్ పార్టీకి వికలాంగులు అండగా ఉండి మూడవసారి మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకోవలని కోరారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వికలాంగులకు పెన్షన్ సరిపోయేంత ఇవ్వలేదని అన్నారు. కనీసం వారి అవసరాలు కూడా తీరే పరిస్థితి అప్పట్లో లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక వికలాంగులు ఆత్మగౌరవంతో ఉన్నారని మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఎన్నికల తర్వాత రూ.6 వేల రూపాయలు వరకు పెన్షన్ ను అందిస్తామని చెప్పిన ఘనత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇదే కాకుండా దివ్యాంగులకు సంక్షేమ పథకాల్లో 5%, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ కల్పిస్తూ, అండగా ఉన్నటువంటి ప్రభుత్వానికి దివ్యాంగులంతా అండగా ఉండాలన్నారు.కాంగ్రెస్, బిజెపి అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్నప్పటికీ ఇంత గొప్పగా సంక్షేమ పథకాలు ఎక్కడ కూడా లేవని,దేశ ప్రజలందరూ కేసీఆర్ వైపు తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారని,తెలంగాణ మోడల్ ను కోరుకుంటున్నారని జైపాల్ యాదవ్ తెలిపారు.వెన్నుపోటు పొడిచే నాయకుడు కావాలా, అభివృధి చేసే నాయకుడు కావాలా అని ఆలోచించాలని వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న కారు గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజారిటీతో ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ను, కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగురవేయాలని అన్నారు. వికలాంగుల జాతీయ నేట్వర్క్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు వస్తే వికలాంగులకు ప్రకటించిన మెనిఫెస్తోలో వికలాంగుల స్థానం ఎక్కడని ప్రశ్నించాలన్నారు. ధివ్యాంగులకు పింఛన్లే కాకుండా దివ్యాంగుల గురుంచి అలోచించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అన్నారు.ప్రభుత్వం వికలాంగులకు పథకాలు ప్రవేశ పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఇప్పుడు ఉన్న మేనిఫెస్టో లో 4000, ఇప్పుడు తీసుకుంటుంది 4016 రూపాయలు అని వికలాంగులుఆలోచించాలన్నారు.పార్టీలు మారే దొంగల మాటలు వినకుండా వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతు ఇస్తూ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ సమావేశంలో వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు మల్లి కార్జున్,మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్ , జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నిట్ట నారాయణ వికలాంగుల నాయకులు రమేష్ నాయక్, శ్రీను నాయక్, చెన్నకేశవులు, వాలి, శ్రీశైలం, మల్లేష్, వెంకటయ్య , సురేష్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

విశాలభారతి,ఆమనగల్లు:తెలంగాణ రాష్ట్రం మల్టిపుల్ 320 లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కీర్తిశేషులు జూలూరి శంకరయ్య 13వ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు బస్టాండ్ ఆవరణలో కీర్తిశేషులు జూలూరి శంకరయ్య, కుమారులు జూలూరి జయప్రకాష్, జూలూరి రమేష్, జూలూరి అశోక్, జూలూరి గోపాల్, జూలూరి సురేష్ లు సమకూర్చిన అన్నదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జూలూరి రమేష్ ప్రారంభించారు. ఆకలితో ఉన్నవారిని ఆకలి తీర్చడం కోసం నిరుపేదలకు సేవలు అందించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలను సహకరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను రమేష్ అభినందించారు. కీర్తిశేషులు జూలూరి శంకరయ్య సేవలను లయన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. ఈ అన్నదాన శిబిరంలో 450 మందికి అన్నదానం చేసినట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ రీజనల్ చైర్మన్ ఏం చంద్రశేఖర్, ఫాస్ట్ జోన్ చైర్మన్ కె. రామ్ రెడ్డి, జిల్లా చైర్మన్ బి. యాదయ్య, సంయుక్త కార్యదర్శి ఎంగలి బాలకృష్ణ, కోశాధికారి కొరివి వెంకటయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు ఏలే. శివకుమార్, కర్నాటి. కొండల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మదన్ గౌడ్, టి. రామ్ రెడ్డి, లయన్ సునీత, క్లబ్ పిఆర్ఓ పాషా, పాండు రెడ్డి, మరియు లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామానికి చెందిన బిజెపి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చైతన్య, రహత్ నగర్ గ్రామ బిజెపి అధ్యక్షుడు రాజేందర్,బిజెపి ఎస్టీ సెల్ భీమ్‌గల్ మండల ఉపాధ్యక్షుడు లింబాద్రి,నరేష్,లక్ష్మణ్,గణేష్,శ్రీరామ్, శ్రీనివాస్ తో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.సునీల్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చేరిన వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి

విశాలభారతి,అమనగల్లు:కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాడుగుల ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అన్నారు. శనివారం మాడ్గుల మండలం పకీరా తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని బాలు తాండ లో ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి, కల్వకుర్తి తాలుక అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ తో కలిసి గడప గడపకు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ హమిలను ప్రజలకు తెలియజేస్తు పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, లాలు నాయక్, గోరియ్య, హనుమాంత్, రాంజా,ఠాగూర్, వాసు, సంతోష్, మోత్య వాలు బావోజీ ,శంకర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌని సురేష్ గౌడ్, యాచారం శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం అర్షద్ ఖాన్



**విశాలభారతి,అమనగల్లు:**కల్వకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇద్దామని ఎడ్మ సత్యం యువసేన నాయకులు,బిఆర్ఎస్ యువజన మైనార్టీ నాయకులు అర్షద్ ఖాన్ తెలిపారు.అభివృద్ధి, సంక్షేమానికి బంగారు బాటలు వేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని,ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కాబట్టే బీఆర్ఎస్ కు ఎదురులేదు.. సీఎం కేసీఆర్, అభ్యర్థి జైపాల్ యాదవ్ కు తిరుగులేదన్నారు.కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులు తప్పవన్నారు.నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడమే తమ ధ్యేయమన్నారు.



# బిజెపి పార్టీ కి ఆకర్షితులై పలువురి చేరిక

**ఆర్మూర్ ,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై పలువురు చేరారు పార్టీలో చేరిన వారికి ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు దేశం కోసం ధర్మం కోసం పాటుపడాలని సూచించారు పార్టీలో చేరిన వారిలో మాజీ జెడ్పిటిసి లతా బీర్ సింగ్ గొప్ప తండా సర్పంచ్ జ్యోతి మోహన్ తో పాటు 20 మంది చేరారు ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షుడు గిరీష్ మాకూరు మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ కన్నడ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ విముక్తి బహుజన్ ముక్తి పార్టీ తోనే సాధ్యం

**నారాయణఖేడ్,విశాలభారతి:** బహుజన్ ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ రాథోడ్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్దా మండలంలోని పలు తాండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసారో చెప్పాలని ప్రశ్నించారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి నీళ్లు, నిధుల విషయంలో మీరేమి చేసారో వివరించాలని అన్నారు. వలసల నిర్మూలనకు మీరు చేసిన కృషి ఏంటి అని అన్నారు. ఈ ఎన్నికల్లో మీరు ఓట్లు అడగడానికి వస్తే చెరుకు వలస కార్మికులు మిమ్మల్ని తన్ని తరుముతారని ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. అలాగే పరిశ్రమలకు వెళ్లే వలస కార్మికులు కూడా మీ భరతం పడతారని అన్నారు. విద్య కొరకు హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు ముల్లె మూట సదురుకుని వెళ్లే నిరుద్యోగులు, వైద్యం కొరకు బీదర్, హైదరాబాద్ లకు వెళ్లే రోగులు మిమ్మల్ని గ్రామాల నుండి తరుముతారని హెచ్చరించారు. బసవేశ్వర ప్రాజెక్టుకు తట్టెడు మట్టి ఎత్తని దద్దమ్మలు ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో bmp నాయకులు సురేష్ నాయక్ రాథోడ్ సురేష్ శ్రీనివాస్ నాయక్ వినోద్ సుభాష్ రమేష్ మోహన్ రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పాలనలోనే యువత ఆత్మహత్యలు

- రాకేష్ రెడ్డి గెలిచిన ప్రజల జీతగాడే.
- బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయండి.
- ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి.

**ఆర్మూర్, విశాలభారతి:**తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన యువత బిఆర్ఎస్ పాలనలో అదే యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గం లోని మాక్లూర్ మండలం గొట్టుముక్కల, బొంకన్ పల్లి, గ్రామాలలో పల్లె పల్లెకు అడుగులు వేస్తూ ఆదరాభిమానాలు చూపిస్తున్న జనంతో ప్రచారం చేశారు. రాజకీయమంటే నాయకుడిగా ఉండి ప్రజలకు చేరువకావాలని, బెదిరింపుల రౌడీయిజం కాదని ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నియోజవర్గంలో డ్రగ్స్,గుడుంబా, గంజాయి వంటి వాటికి యువతను బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. డబల్ ఇంజన్ సర్కార్ అయిన బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికి రెండు పెన్షన్లు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, ప్రజల తీర్పు ప్రధాని నరేంద్ర మోడీ వైపు మాత్రమే ఉండాలని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన రాకేష్ రెడ్డి ప్రజల జీతగాడే అని చెప్పుకొచ్చారు. సిలిండర్లపై సబ్సిడీ, యూరియా, సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, ఉపాధి హామీలాంటి పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనన్నారు. ఎంపీ ఎన్నికల్లో కవితను ఎంపీ అరవింద్ ఓడిస్తే ఇండ్లలో పింఛన్లు ఆగిపోయాయా అని ప్రజలను అడిగారు. భాజపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఒక్క వడ్ల గింజ తరుగు ఉండబోదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సురేష్ నాయక్,గంగ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ లత పీర్ సింగ్,సంతోష్ ,గంగాధర్,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా బాల్కొండను తీర్చిదిద్దుతా

- నాపై ఎన్ని ఆరోపణలు చేస్తే,అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో బాల్కొండ నియోజకవర్గాని కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని,మళ్లీ తనను ఆశీర్వదించి మూడోసారి గెలిపించాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఆయన మోర్తాడ్ మండంలోని సుంకెట్ , దోన్‌పాల్,గాండ్లపేట్ లలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామల్లో మహిళలు బోనాలతో,గ్రామస్తులు వలగొడుగు,డప్పులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ మళ్లీ ఆశీర్వదించండి సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలోనే బాల్కొండ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు.తనపై బీజేపీ,కాంగ్రెస్ అభ్యర్థులు చిల్లర మల్లర ఆరోపణలు చేస్తూ వస్తున్నారని, వారెంత ఆరోపణలు చేస్తే అంతగా అభివృద్ధి చేసి చూపుతానని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ అభ్యర్థి పదేళ్లుగా హైదరాబాద్‌లో ఉండి ఇప్పుడు నియోజకవర్గానికి వచ్చారని,పాపం ఆమెకు ఇక్కడి గ్రామాల అభివృద్ధి ఎలా జరిగిందో తెలియదని,ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదవి వెళ్లిపోతున్నారని,ఇక్కడ అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసునని, తన గురించి ఇక్కడ ప్రజలందరికీ తెలుసునని ఎవరో ఏమో చెబితే నమ్మే పరిస్థితిలో వారు లేరన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి వస్తే గ్రామాల్లో ప్రజలు నిలదీ యాలని ఆయన కోరారు. ఇక్కడికి వచ్చి ఏవేవో హామీలిస్తున్నాడని,కర్ణాటకలో అలవిమాలిన హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ఉదంతాన్ని గుర్తు చేసి ప్రశ్నించాలని అన్నారు.ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిలో ప్రజలు అడిగినవి, అడగనివీ ఉన్నాయని,తనను బాల్కొండ నియోజకవర్గం బిడ్డలా చూసుకున్నదని, తన కుటుంబానికి అండగా నిలస్తూ వస్తున్నదని,అందుకే ప్రజలపై, నియోజకవర్గంపై ప్రేమతో అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నానని అన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోని మంత్రి వేముల వివరించారు. రైతుబంధు ఆలోచన కాంగ్రెస్,బీజేపీలకు ఇంతకాలం ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వచ్చి కాంగ్రెస్ వస్తే కరెంట్ ఐదు గంటలిస్తామని చెప్పడం విడ్డూరమని ,ఇక్కడ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న విషయం పాపం ఆయన తెలియనట్టుందని,జనాలు నవ్వుకుంటూన్నారని ఆయన ఎద్దేవా చేశారు.ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే కాంగ్రెస్ హయాంలో వసూళ్ల పర్వం కొనసాగేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు,బీజేపీ వస్తే పైసలకు కరెంటు, తస్మాత్ జాగ్రత్త అని ప్రజలకు సూచించారు.జై శ్రీరాం నినాదాలు తప్ప బీజేపీ ఏమీ చేయలేదన్నారు.సుంకెట్ , గాండ్లపేట్ లో చెక్‌డ్యాంలు తనను ఎవరూ అడగకుండానే నిర్మింపజేశానని,వేలాది ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరుతున్నదన్నారు.దోన్‌పాల్ చిన్న గ్రామమైనా నలుదిక్కులా బీటీ రోడ్లు వేయించానని,హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలకు స్టీల్‌పైప్ లైన్ కోసం సీఎంను కోరితే అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక హన్మంత్‌రెడ్డి లిఫ్టుకు ఎటువంటి సమస్యలు ఉండబోవన్నారు. ఈ ప్రచారంలో మండల,గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీకి

- పలువురు గొల్ల కురుమ నాయకులు పార్టీలో చేరిక

**ఆర్మూర్,విశాలభారతి:** రానున్న సార్వత్రిక ఎన్నికల లో ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని గొల్ల కురుమల పూర్తి మద్దతు బి ఆర్ ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు బి ఆర్ ఎస్ ఆర్మూర్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఉంటుందని తెలిపారు, శనివారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో గొల్ల కురుమ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా చేసి పార్టీలోకి స్వాగతించారు పార్టీలో చేరిన వారిలో గంగుల బాపూరావు జిల్లా యాదవ కన్వీనర్, ఆర్మూర్ యాదవ కన్వీనర్ రాజమల్లు, రాజన్న కిష్టన్న సాగర్ విజయ్ సాయిలు యాదవ్ బేగం చిన్నయ్య మహేష్ యాదవ్ తరుణ్ యాదవ్ తదితరులు చేరారు.



# బిజెపి గెలుస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు

- బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి గెలుస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు ఇప్పిస్తానని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. మోర్తాడ్ మండలం దోన్‌పాల్,వడ్యాట్ గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏలేటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల అవినీతి,అక్రమాలు చాలా పెరిగిపోయాయన్నారు.ఆ అవినీతి అక్రమార్కులని గద్దె దించాలంటే బాల్కొండలో బిజెపి జెండా ఎగరాల్సిందే అన్నారు.గ్రామాల్లో ప్రతీ అభివృద్ధి పనికి కేంద్రం నిధులు పంపిస్తుందన్నారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి, అతని సోదరుడు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో గంజాయిని పెంచి పోషించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మత్తుకు బానిసలుగా చేస్తున్నారని మండిపడ్డారు.70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం చాలా వెనక్కి పోయిందన్నారు. కాంగ్రెస్ వాళ్ళు కొత్తగా ఆరు గ్యారంటీలతో వస్తున్నారని అన్నారు.అధికారంలో ఉండి ప్రజలకు సేవ చేయని ఈ అసమర్ధ ప్రభుత్వాలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు.నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసిన డబల్ బెడ్ రూమ్ లు, దళిత బంధు,బీసీ బంధు ఎవ్వరికి ఇవ్వలేని అసమర్ధ మంత్రి ప్రశాంత్ రెడ్డి అని విమర్శించారు.మంత్రి పదవిలో ఉన్న ప్రశాంత్ రెడ్డి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేస్తున్నాడని వివరించారు.బిజెపి పార్టీకి బాల్కొండలో ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలను కోరారు.బిజెపి గెలిచిన వెంటనే నియోజకవర్గంలో మొట్టమొదట గంజాయిని రూపుమాపు తనని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు శివ,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు పుప్పాల నరేష్,ప్రకాష్, శివానంద్,మహిపాల్,వినాయక్,దేవేందర్,శేఖర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily



ఆదివారం,
05.11. 2023
హైదరాబాద్



# 'జపాన్' నా మనసుకు చాలా దగ్గరైన చిత్రం

హీరో కార్తీ

హీరో కార్తీ తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హైస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా నవంబర్ 10న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా హాజరైన ప్రీరిలీజ్ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకలో దర్శకుడు వంశీ పైడిపల్లి, సుప్రియ యార్లగడ్డ అతిధులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తీ మాట్లాడుతూ.. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు. నిజాయితీగా కష్టపడుతూ మన ప్రతిభని పెంచుకుంటూ వెళితే ఎక్కడికైనా వెళ్ళొచ్చు అనడానికి ఉదాహరణ నాని. సహాయ దర్శకుడిగా మొదలై, నటుడిగా మారి, కొత్తకొత్త పాత్రలు చేస్తూ, కొత్త దర్శకులని, కొత్త కథలని ప్రోత్సహించే హీరో నాని. ఆయన ప్రతి సినిమా తో సర్ ప్రైజ్ ఇస్తారు. 'దసరా'లో నానిని చూసి చాలా ఆశ్చర్యపోయాను. జెర్సీ టైం లెస్ ఫిలిం. నాని నటన అద్భుతం. అందరినీ హత్తుకుంది. అలాగే తను నిర్మించే చిత్రాలు, వెబ్ షోస్ కూడా చాలా యూనిక్ గా వుంటాయి. నాని వండర్ ఫుల్ జర్నీకి అభినందనలు. తన 'హాయ్ నాన్న' చిత్రానికి ఆల్ ది బెస్ట్ . సర్దార్ తర్వాత నాగార్జున అన్నయ్య, అన్నపూర్ణ స్టూడియోస్ జపాన్ చిత్రాన్ని విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది. నాగార్జున అన్నయ్య ఫస్ట్ షో చూసి సర్దార్ బాగా ఆడుతుందని కాల్ చేసి చెప్పారు. ఈ చిత్రం పెద్ద విజయాన్ని ఇస్తుందని నమ్మకం వుంది. జపాన్ కథ విన్నప్పుడే నాకు నేను కొత్తగా మారాలని నిర్ణయించుకున్నాను. గెటప్ తో పాటు వాయిస్ ని కూడా ఇందులో మార్చాం. ఈ చిత్రం నా మనసుకు దగ్గరైన చిత్రం. రాజు మురగన్ సమాజం పట్ల ప్రేమ వున్న దర్శకుడు. జపాన్ పాత్రలో స్వార్ధం వుంటుంది. ఈ సమాజం తనకి ఏది ఇచ్చిందో అదే తిరిగి ఇచ్చే పాత్ర తనది. వినోదంతో పాటు ఆలోచింపజేసే ప్రశ్నలు సంధించే చిత్రమిది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ఖైదీ చూసినప్పుడు ఈ చిత్రాన్ని అసలు ఎలా ఒప్పుకున్నారని సర్ ప్రైజ్ అయ్యారో జపాన్ చూసి కూడా అలానే సర్ ప్రైజ్ అవుతారు, జపాన్ నాకు చాలా ముఖ్యమైన చిత్రం. జపాన్ నవంబర్ 10న రాబోతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూడాలి' అని కోరారు.


# క్యూట్ గా ఖుషీ!



అతిలోక సుందరి స్వీట్ డాటర్ ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి కొత్త ఫోటోలు ఎప్పటికప్పుడు నెట్టింట కాక పుట్టిస్తుంటాయి. చిట్టిపొట్టి దుస్తుల్లో ఖుషీ ఒదిగిపోతున్న వైనం యువతరం నిత్యం హాట్ టాపిక్. నవ నాయిక అందాల ఆరబోత హైలైట్ అవుతుంది. ఆల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అగ్గిరాజేస్తుంది. తాను ఏం చేసినా సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవ్వాలని చూస్తుంది. తాజాగా ఖుషీ కపూర్ కొత్త ఫోటో ఒకటి అంతర్జాలంలోకి వచ్చేసింది. అమ్మడు బ్లాక్ ఔట్ ఫిట్ లో అగ్గిరాజేస్తుంది. పాల నురుగుల సౌందర్యంతో కట్టిపడేస్తుంది. షోల్డర్ లెస్ అండ్ థై అందాల షోతో వావ్ అనిపిస్తుంది.రెండు చేతులపైనా బ్యూటీ టాటూస్ చూపరులను ఆకర్షిస్తున్నాయి. నెక్ పై అందమైన గొలుసు మరింత అందంగా ఫోకస్ చేస్తుంది. బ్యూటీ హెయిర్ స్టైల్..ఎంపిక చేసుకున్న భంగిమ ప్రతీ దానిలో ఖుషీ స్పెషాల్టీ కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇన్ బాక్స్ లో అభిమానుల కామెంట్లు అంతే ఇంట్రెస్టింగ్. ఖుషీ నటిస్తోన్న'ది అర్చీస్' రిలీజ్ కి ముందే బ్యూటీ బోలెడంత పాపులారిటీ దక్కించు కుంటుంది. ఈ సిరీస్ రిలీజ్ కి ఇంకా నెల రోజులే సమయం ఉంది. దీంతో ఖుషీ నుంచి కొత్త ఫోటో షూట్ల వేగం పెరిగింది. వరుసగా కొత్త ఫోటోలతో అమ్మడు ఇన్ స్టాలో నానుతోంది. డెబ్యూ కి ముందే తనని తాను వ్యక్తిగతంగా తెలివిగా ప్రమోట్ చేసుకుంటుంది. అదే సిరీస్ తో ఇంకా కొంత మంది కొత్త వాళ్లు పరిచయమవుతన్నారు. కానీ వాళ్లెవ్వరూ వ్యక్తిగత ప్రచారంపై అంతగా దృష్టి పెట్టలేదు. కేవలం ఖుషీ మాత్రమే తనని తాను తెలివిగా ప్రమోట్ చేసుకుంటుంది.


# 'స్వయంభూ' కోసం సవ్యసాచిగా మారిన హీరో నిఖిల్

హీరో నిఖిల్ ల్యాండ్‌మార్క్ 20వ చిత్రం 'స్వయంభూ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం కోసం వియత్నాంలో దాదాపు ఒక నెల రోజులు కఠోర శిక్షణ తీసుకున్నారు నిఖిల్. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌కు చెందిన భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ ఎపిక్ ఒడిస్సీలో లెజెండరీ యోధుని పాత్రను పోషించడానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నారు నిఖిల్. నమ్మశక్యం కాని యుద్ధ సన్నివేశాలతో కూడిన ఈ చిత్రంలో నిఖిల్ కొన్ని అద్భుతమైన స్టంట్స్ చేయనున్నారు. ట్రైనింగ్ సెషన్ పూర్తయిన వెంటనే, నిఖిల్ కత్తి యుద్ధం మొదలైనవాటిలో ప్రోగా మారడానికి ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. కఠినమైన ప్రాక్టీస్ సెషన్ నిఖిల్‌ను సవ్యసాచి గా చేసింది. ఇప్పుడు రెండు చేతులతో కత్తియుద్ధం చేయగలుగుతున్నారు. నిఖిల్ షేర్ చేసిన వీడియో... కత్తి యుద్ధంలో అతని నైపుణ్యాన్ని చూపుతుంది. బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్స్ తో దూసుకెళ్తున్న సంయుక్త ఈ చిత్రం కథానాయికగా నటిస్తోంది. స్వయంభూ నిఖిల్ కెరీర్ లోనే హై బడ్జెట్ సినిమాగా తెరకెక్కుతోంది.



# 'హాయ్ నాన్న' నుంచి బ్లిస్ ఫుల్ మెలోడీ

నేచురల్ స్టార్ నాని సినిమాల్లో సాధారణంగా చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లు ఉంటాయి. అదే విధంగా, శౌర్యువ్ దర్శకత్వం వహించిన నాని పాన్ ఇండియా చిత్రం 'హాయ్ నాన్నా' కూడా డిఫరెంట్ జోనర్ సాంగ్స్ ఆల్బమ్ తో అలరిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలోని మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నుంచి మూడో సింగిల్ 'అమ్మాడి' పాట ఇప్పుడు విడుదలైంది. మృణాల్ ఠాకూర్ తన థర్డ్ యానివర్సరీని రివిల్ చేస్తూ తన పెర్ ఫార్మెన్స్ తో పాట ప్రారంభమవుతుంది. "ఇది నా భర్తకు అంకితం చేస్తున్న చాలా ప్రత్యేకమైన పాట. అతను ఎప్పటిలాగే ఆలస్యంగా వస్తున్నారు. పాట నా మాతృభాష తెలుగులో ఉంది'' అంటూ మృణాల్ వాయిస్ తో పాట మొదలౌతుంది. ఈ పాట నాని, మృణాల్‌ల స్వీట్, బ్యూటీఫుల్ ప్రేమకథను చూపిస్తూ పెద్ద వేడుకను సెలబ్రేట్ చేస్తోంది. ఈ సోల్ ఫుల్ మెలోడీ.. వారి పెళ్లి రోజు నుండి, వివాహ ప్రారంభ రోజులలో వారు కలసివున్న అద్భుతమైన రోజుల వరకు, ప్రేమ యొక్క కొత్త అధ్యాయాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ పాటలో నాని, మృణాల్ డిలైట్ ఫుల్ కెమిస్ట్రీ మెస్మరైజ్ చేస్తోంది. హేషామ్ అబ్దుల్ వహాబ్ ఇన్స్టంట్ గా కనెక్ట్ అయ్యే మరొక ప్లజెంట్ నంబర్‌ను అందించారు. మొదటి రెండు పాటల్లాగే ఇది కూడా ఆల్బమ్‌లో మరో బ్లాక్‌బస్టర్ సాంగ్ అవుతుంది. కృష్ణకాంత్ ఆకట్టుకునే, మీనింగ్ ఫుల్ లిరిక్స్ అందించారు. కాల భైరవ, శక్తిశ్రీ గోపాలన్ వోలక్స్ ఎక్స్ ప్రెషివ్ గా వున్నాయి.





# ఫెమినాపై మలైకా

బాలీవుడ్ ఐటం బాంబ్ మలైకా అరోరా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 50 ఏళ్లకు చేరువలో ఉన్నా వయసు దాచేసి మరీ తనలో హాట్ యాంగిల్ ని ఎప్పటికప్పుడు ఆవిష్కరిస్తూనే ఉంటుంది. కుర్రభామలకి ఏమాత్రం తీసిపోనంటూ గ్లామర్ రేసులో నిలిచే ప్రయత్నం చేస్తుంటుంది. కవర్ పేజీలపై సొగసైన భంగిమలతో ఆకర్షించడం అమ్మడి ప్రత్యేకత. ఓ రకంగా మలైకాలో ఇలాంటి ప్రయత్నాలు ప్రశంసించదగ్గవే. వయసు మీద పడిపోయిందని దిగాలు పడకుండా పోటీలో నిలవాలని తనకు ఉన్న కసి పట్టుదలని కచ్చితంగా మెచ్చుకోవాల్సిందే. అవకాశాలు వచ్చినా..రాకపోయినా ఎదుట వారిపై నిందలు వేయకుండా మలైకా తన పని తానేదో చూసుకుంటుంది. ఆ రకంగా మలైక విషయంలో బాలీవుడ్ మొదటి నుంచి పాజిటివ్ గానే ఉంటుంది. తాజాగా మలైకా ఆరోరా ఫెమీనా కవర్ పేజీ కోసం ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సాగరకన్య దుస్తుల్లో అమ్మడు సెగలు పుట్టిస్తుంది.

# ధృవ నక్షత్రం నుంచి లిరికల్ సాంగ్



వర్సెటైల్ యాక్టర్ చియాన్ విక్రమ్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ "ధృవ నక్షత్రం". రితూ వర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓండ్రగ ఎంటర్ టైన్ మెంట్, ఒరువూరిలియోరు ఫిల్మ్ బ్యానర్స్ పై నిర్మిస్తూ.. రూపొందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ "ధృవ నక్షత్రం, ఛాప్టర్ 1 యుద్ధకాండం" ఈ నెల 24న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. "ధృవ నక్షత్రం, ఛాప్టర్ 1 యుద్ధ కాండం" నుంచి 'కరిచే కళ్లే..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. హ్యారిస్ జయరాజ్ సంగీతాన్ని అందించిన ఈ పాటకు రాకేందు మౌళి లిరిక్స్ రాయగా..శ్రీలేఖ పార్థసారధి పాడారు. 'కరిచే కళ్లే చూసి కుదేలయ్యానయ్యా...గరుకు ఒళ్లే నన్ను లాగెనురా బాయ్యా...వయసిక ఆగనంది అట్టా ఇట్టాగుంది..యెంటనే తాంబూలాలు మార్చేసుకోమంది...' అంటూ హీరోయిన్ లవ్ ఫీలింగ్స్ చెబుతూ సాగుతుందీ పాట. బ్యూటిఫుల్ మెలోడీగా హ్యారీస్ జయరాజ్ కంపోజ్ చేసిన ఈ పాట అమ్మాయిల లవ్ ఆంథెమ్ కానుంది.

# మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' కోసం జవాన్, బాహుబలి యాక్షన్ కొరియోగ్రాఫర్ కెచా



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ట్రెండ్ అవుతోంది. ప్రభాస్, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ వంటి భారీ తారాగణంతో కన్నప్ప తెరకెక్కుతోంది. అలాంటి కన్నప్ప కోసం అంతర్జాతీయ యాక్షన్ కొరియోగ్రాఫర్ రంగంలోకి దిగారు. బాహుబలి, జవాన్, పొన్నియిన్ సెల్వన్ వంటి భారీ ప్రాజెక్టులకు కెచా ఫైట్స్ కంపోజ్ చేశారు. ఆయన కంపోజ్ చేసిన పోరాట సన్నివేశాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కన్నప్ప కోసం ఆయన కంపోజ్ చేయబోయే సీక్వెన్సులు ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెట్టేస్తాయి. మంచు విష్ణు ఈ కన్నప్ప సినిమాను అంతర్జాతీయ స్థాయిలో మలుచుతున్నారు. ప్రాచీన యుద్ధాలను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. నాడు వాడిన ఆయుదాలు, నాడు జరిగిన పోరాటలు, హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో కన్నప్పను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రేక్షకులను థ్రిల్ చేసే పోరాట సన్నివేశాలెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి. వాటిని కెచా అద్భుతంగా కంపోజ్ చేస్తారు. ఆయన రాకతో కన్నప్ప మరోస్థాయికి వెళ్లింది. కన్నప్ప సినిమాను చూసిన ప్రేక్షకులకు కచ్చితంగా కొత్త అనుభూతి కలుగుతుంది అంటూ కన్నప్ప టీం తెలిపింది. థాయ్ లాండ్, హాంకాంగ్ వంటి దేశాల నుంచి 80 మంది ఫైటర్లను కూడా కన్నప్ప సెట్స్ మీదకు తీసుకువచ్చారు. వారందరితో కెచా కంపోజ్ చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు మాస్టర్ పీస్‌లా ఉండబోతున్నాయి. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేయనున్నాయి.

# డిసెంబర్ 15న 'ఆలంబన'



యువ కథానాయకుడు, సీనియర్ దర్శకుడు కోదండ రామిరెడ్డి తనయుడు వైభవ నటించిన తాజా సినిమా 'ఆలంబన'. ఆయన సరసన పార్వతి నాయర్ కథానాయికగా నటించారు. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషించారు. పారి కె విజయ్ దర్శకత్వం వహించారు. కోటపాడి రాజేష్ సమర్పణలో కేజేఆర్ స్టూడియోస్, కౌస్తుభ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. గంగ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తోంది. డిసెంబర్ 15న తెలుగు, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు. 'ఆలంబన' కథ విషయానికి వస్తే... హీరో అపర కుబేరుల ఇంట్లో జన్మిస్తాడు. కానీ, దురదృష్ట వశాత్తు వాళ్ళ కుటుంబం ఆస్తి అంతటినీ కోల్పోతుంది. రాజభవనం లాంటి ఇంటి నుంచి నడిరోడ్డు మీదకు కట్టు బట్టలతో వచ్చేస్తారు. అటువంటి పరిస్థితులలో ఓ శుభ ముహూర్తంలో హీరో జీవితంలోకి జీని అడుగు పెడతాడు. ఆ తర్వాత ఏమైంది? తనకు ఎదురైన పరిస్థితులను జీనీ ఏ విధంగా ఎదుర్కొన్నాడు? అనేది వెండితెరపై చూడాలి. ''ప్రేక్షకులకు వినోదం అందించే చిత్రమిది. హీరోకి, వాళ్ళ కుటుంబానికి ఎదురయ్యే పరిస్థితులు కడుపుబ్బా నవ్విస్తాయి. వినోదంతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథ కూడా ఉంది. హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ కథ, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి'' అని చిత్ర బృందం పేర్కొంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.